# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | మంగళవారం | 13-05-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:68 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## ఏపీలో గెస్ట్ లెక్చరర్లకు శుభవార్త...

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్లకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. వారి పారితోషికాలను గణనీయంగా పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సోమవారం నాడు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు (జీఓ) జారీ చేసింది. పెంచిన వేతనాలు తక్షణమే అమల్లోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.




## భారత్ సత్తా ఏంటన్నది
# పాక్‌కు అర్థమైంది..

- జాతిని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగం
- భారత్ కొట్టిన దెబ్బకు పాక్ నిరాశా నిస్పృహల్లో కూరుకుపోయిందన్న ప్రధాని
- కనీసం పాక్ యుద్ధవిమానాలు గాల్లోకి ఎగరలేని పరిస్థితి కల్పించామని వివరణ
- పాక్ ప్రయోగించిన డ్రోన్లు, క్షిపణులు మన సరిహద్దులు కూడా దాటలేదు
- కాల్పుల విరమణకు పాక్ ప్రపంచ దేశాలను వేడుకుంది
- ఇక భారత్ షరతుల మేరకే చర్చలు ఉంటాయి
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ,మే12,(నిజం చెపుతాం) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత్-పాకిస్థాన్ వివాదం నేపథ్యంలో నేడు జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా, ఎక్కడ ఉన్నా భారత్ తుదముట్టించి తీరుతుందని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ తో పాకిస్థాన్ కు మాత్రమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఉగ్రవాదులు, ఉగ్రవాద సానుభూతిపరులకు భారత్ ఏంచేస్తుందన్నది బాగా అర్థమైందని అన్నారు. భారత రక్షణ దళాల సామర్థ్యం ఏంటన్నది ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్ చవిచూసిందని తెలిపారు.

**పాక్ ప్రయోగించిన డ్రోన్లు, క్షిపణులు మన సరిహద్దులు కూడా దాటలేదు...**

రెండున్నర దశాబ్దాలుగా పాకిస్థాన్ లో విచ్చలవిడిగా తిరుగుతున్న ఉగ్రవాద తండాలను భారత్ ఒక్క దెబ్బతో తుడిచిపెట్టేసింది. భారత్ కు వ్యతిరేకంగా పాక్ గడ్డపై నుంచి కుట్రలు పన్నుతున్న ఉగ్రవాద ముఠాల అంతుచూసింది. భారత్ కొట్టిన దెబ్బకు పాకిస్థాన్ నిరాశా నిస్పృహల్లో కూరుకుపోయింది. మన సైన్యం దెబ్బకు పాక్ అచేతనావస్థకు చేరుకుంది. మన దాడులతో దిక్కుతోచని స్థితిలో పడిపోయిన పాక్ చివరికి భారత్ లోని జనావాసాలు, పాఠశాలలపై దాడికి దిగింది. పాక్ ప్రయోగించిన డ్రోన్లు, క్షిపణులు మన సరిహద్దులు కూడా దాటలేదు.


మిగతా 10వ పేజీలో..





## రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం
# కట్టుబడి ఉంది...

- నగరం సాఫ్ట్‌వేర్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ హబ్‌గా రూపుదిద్దుకుంటోందన్న సీఎం
- ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్న ముఖ్యమంత్రి
- రూ.3 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు
- హైదరాబాద్‌లో సొనాటా సాఫ్ట్‌వేర్ కార్యాలయాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మే13,(నిజం చెపుతాం) హైదరాబాద్ నగరం సాఫ్ట్‌వేర్, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) హబ్‌గా రూపుదిద్దుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నగరంలోని నానక్‌రామ్‌గూడలో ప్రముఖ టెక్నాలజీ సంస్థ సొనాటా సాఫ్ట్‌వేర్ నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ, హైదరాబాద్ నగరం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)-రెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు సైతం కీలక కేంద్రంగా మారిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రగతిశీల విధానాల ఫలితంగా కొత్తగా రూ.3 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు రాష్ట్రానికి తరలివచ్చాయని, తద్వారా లక్షకు పైగా నూతన ఉద్యోగావకాశాలు కూడా సృష్టించబడ్డాయని వివరించారు.

## అధికార ఘనం... ఇదేమి చోద్యం




- కొత్తగట్ల ట్రైబల్ మహిళా సొసైటీ ర్యాంపులో అక్రమ తవ్వకాలు
- సొసైటీ రూల్స్ కు విరుద్ధంగా జేసీబిల తవ్వకాలు
- తెలంగాణా గోదావరిలో ఆంధ్ర ఇసుక మాఫియా
- జాడ లేని మైనింగ్ శాఖ

చర్ల మే12(నిజం చెపుతాం)గొమ్ముగూడెం"గోదారమ్మ సాక్షిగా"అక్రమ ఇసుక తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి.కొత్తగట్ల మహిళా సొసైటి పేరిట ఇసుక ర్యాంప్ మంజూరు అవ్వగా ఆయా సొసైటి రూల్స్ను బ్రేక్ లు వేసిన ఇసుక మాఫియా చెలరేగిపోతున్నారు.సొసైటీ నిబంధనల ప్రకారం మనుషులతో ట్రక్టర్ల ద్వారా డంపింగ్ చెయ్యాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా జేసిబిలు, టిప్పర్లను ఉపయోగించి డైరెక్ట్ గోదావరిలో తవ్వకాలు జరుపుతున్నారు.ఆదివారం ఆ ప్రాంతానికి చేరుకున్న నిజం న్యూస్ కు కెమారాకు విస్తుపోయే దృశ్యాలు చిక్కాయి....

## యుద్ధం అంటే రొమాంటిక్ కాదు



-యుద్ధం అంటే బాలీవుడ్ సినిమా కాదన్న జనరల్ మనోజ్ నరవణె
- ఎన్నో కుటుంబాలు ప్రియమైన వారిని కోల్పోవాల్సి ఉంటుందని వ్యాఖ్య
-సరిహద్దుల్లో నివసించే వారి పరిస్థితి దారుణంగా ఉంటుందన్న మాజీ ఆర్మీ చీఫ్
- యుద్ధం అనివార్యమైతే తప్ప అది చివరి ప్రత్యామ్నాయంగానే ఉండాలి

న్యూఢిల్లీ,మే12,(నిజం చెపుతాం) భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో కాల్పుల విరమణ ఒప్పందంపై కొందరు ప్రశ్నలు లేవనెత్తుతున్న తరుణంలో, భారత సైన్యం మాజీ అధిపతి జనరల్ మనోజ్ నరవణె కీలక వ్యాఖ్యలు చేశారు. యుద్ధమంటే రొమాంటిక్ వ్యవహారం కాదని, అదొక బాలీవుడ్ సినిమా అసలే కాదని ఆయన స్పష్టం చేశారు. ఘర్షణ వాతావరణానికి స్వస్తి పలికి, దౌత్య మార్గాల ద్వారా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.పుణెలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఒక కార్యక్రమంలో జనరల్ నరవణె ప్రసంగించారు.

## నలుగురు ఆర్టీఐ కమిషనర్ల
# నియామకం...

- పీవీ శ్రీనివాసరావు, మొహసినా పర్వీన్, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్యరెడ్డికి బాధ్యతలు
- ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం




హైదరాబాద్,మే13,(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలకమైన నియామకాలు చేపట్టింది. రాష్ట్ర సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కమిషనర్లుగా నలుగురిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గత కొంతకాలంగా ఈ పదవులు ఖాళీగా ఉండటంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.నూతనంగా నియమితులైన వారిలో పీవీ శ్రీనివాసరావు, మొహసినా పర్వీన్, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్యరెడ్డి ఉన్నారు. పౌరులకు సమాచారం అందించడంలో ఆర్టీఐ చట్టం కీలక పాత్ర పోషిస్తున్న విషయం విదితమే.

## యుద్ధ విరమణపై పార్లమెంటులో
# చర్చ జరపాలి

-కేంద్ర ప్రభుత్వ యుద్ధ విరమణపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర విమర్శలు
- ప్రధాని మోదీ వైఖరిని తప్పుబట్టిన వైనం
- సైనికుల పోరాటం వృధా అయ్యిందని, దేశ సార్వభౌమత్వం ప్రశ్నార్థకమని వ్యాఖ్య



హైదరాబాద్,మే13,(నిజం చెపుతాం) కేంద్ర ప్రభుత్వం తీసుకున్న యుద్ధ విరమణ నిర్ణయంపై, ముఖ్యంగా దానిని ప్రకటించిన తీరుపై తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. దేశమంతా సైన్యానికి అండగా నిలిచిన కీలక సమయంలో, ఎలాంటి చర్చలు లేకుండా కేవలం 'ఎక్స్' వేదికగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ యుద్ధ విరమణ చేయడం ఆవేదన కలిగించిందని అన్నారు.సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, మన సైనికులు ధైర్యసాహసాలతో పోరాడుతున్న వేళ, వారి త్యాగాలు ఒక కొలిక్కి రాకముందే యుద్ధాన్ని అర్థాంతరంగా ఆపేయడం ద్వారా ప్రధాని మోదీ వారి పోరాట స్ఫూర్తిని నీరుగార్చారని ఆరోపించారు.దేశమంతా ముక్తకంఠంతో సైన్యానికి సంఘీభావం ప్రకటించిన సమయంలో, కేంద్ర ప్రభుత్వం ఇలాంటి నిర్ణయం తీసుకోవడం దారుణం. ఒక్క ఎక్స్ పోస్టుతో దేశ సార్వభౌమత్వాన్ని ప్రధాని మోదీ ప్రశ్నార్థకంగా మార్చారు" అని ఆయన వ్యాఖ్యానించారు. గతంలో ఇందిరాగాంధీ దాయాది దేశం విషయంలో వ్యవహరించినంత సమర్థవంతంగా మోదీ వ్యవహరించలేకపోయారని పొన్నం విమర్శించారు. చిన్న చిన్న ఘటనలు జరిగినప్పుడు నాటి ప్రధాని మన్మోహన్ సింగ్‌ను ప్రశ్నించిన మోదీ, ఇప్పుడు తాను తీసుకున్న నిర్ణయానికి ఏం సమాధానం చెబుతారని నిలదీశారు.



# పాకిస్థాన్‌లో భూకంపం..

**రిక్టర్ స్కేల్‌పై 4.6గా తీవ్రత నమోదు**

మే12,(నిజం చెపుతాం) పొరుగు దేశం పాకిస్థాన్‌లో మరోసారి భూమి కంపించింది. సోమవారం మధ్యాహ్నం భారత కాలమానం ప్రకారం 1:26 గంటలకు పాకిస్థాన్‌లో భూకంపం సంభవించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 4.6గా నమోదైనట్లు తెలిపింది. తాజా భూకంపం వల్ల ఆస్తి లేదా ప్రాణ నష్టం జరిగినట్లు ఎటువంటి నివేదికలు అందలేదని అధికారులు పేర్కొన్నారు.గత మూడు రోజుల్లో పాకిస్థాన్‌లో భూమి కంపించడం ఇది మూడోసారి కావడం గమనార్హం. శనివారం కూడా పాకిస్థాన్‌లో రెండుసార్లు భూకంపాలు సంభవించాయి.

# విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి...

మునుగోడు మే 12 (నిజం న్యూస్): సోమవారం మునుగోడు మండలం లోని ఎరువుల దుకాణాల డీలర్లకు మునుగోడు రైతువేదిక నందు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు సకాలంలో అందుబాటులో ఉంచాలని అలాగే ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని ఎమ్మార్పీ కి మించి అధిక ధరలకు విక్రయిస్తే దుకాణా దారులపై కఠిన చర్యలు తీసుకుంటామని, దుకాణాలను సైతం సీజ్ చేస్తామని హెచ్చరించారు. విత్తనాలు,ఎరువుల అమ్మకపు వివరాలను రికార్డుల్లో ప్రతిరోజు పొందుపరచాలని సూచించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి పద్మజ మాట్లాడతూ కాటన్ విత్తనాలను ఎమ్మార్పీ రేటు 901. రూ మరియు వ్యవసాయ అధికారి ఫోన్ నెంబర్ తొ ఫ్లెక్సీలను ప్రతి విత్తన దుకాణాల ముందు పెట్టాలని సూచించారు. రైతులకు బిల్లు కచ్చితంగా ఇవ్వాలని సూచించారు. నకిలీ విత్తనాలు మరియు లూజ్ విత్తనాలు ఎవరైనా విక్రయం చేస్తే తమకు సమాచారం ఇవ్వాలని మరియు నకిలీ విత్తనాలు కొని రైతులను మోసపోవద్దని లైసెన్స్



వున్న దుకాణాల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి బిల్లుల ను పంట కాలం పూర్తి అయ్యేవరకు జాగ్రత్త చేసుకో వాలని రైతులకు సూచించారు. విత్తన, ఎరువుల మరియు పురుగు మందుల చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు వేసవి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి...

**- ఎం.ఈ.ఓ ఎర్ర లక్ష్మీ**

ఆలేరు మే 12 (నిజం చెపుతాం)మే 15వ తేదీ నుండి 15 రోజుల పాటు 6వ తరగతి నుండి 9వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులను విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మీ అన్నారు.ఇండోర్ అవుట్ డోర్ క్రీడలు,స్పోకెన్ ఇంగ్లీష్,చిత్రలేఖనం విభాగాలలో శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు.ఆలేరు మండలంలో మూడు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది.అట్టి కేంద్రాలు 1.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలేరు – మంజుల 9505932828. 2. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల – కొలనుపాక – వేణుగోపాల్ 8977595814. 3.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల షారాజీపేట– జ్యోతిరాజు 9849190834. లను ఏర్పాటు చేశారు.ఈ వేసవి శిక్షణ తరగతుల్లో పాల్గొనే విద్యార్థులు పై పాఠశాలల



ప్రధానోపాధ్యాయులను సంప్రదించి మరిన్నీ వివరాలు తెలుసుకొని ఇట్టి సదా అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# రత్తిపల్లి లొ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

మునుగోడు మే 12 (నిజం న్యూస్): మునుగోడు మండలం రత్తిపల్లి గ్రామానికి చెందిన కోట్ల వసుమతి భర్త ఉమారెడ్డి కి శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ద్వారా మంజూరి అయిన 30,500/- రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎం రిలీఫ్ ఫండ్ ) చెక్కును గ్రామ పెద్ద మనుషుల ద్వారా లబ్ధిదారునికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్,గాదె బిక్షమయ్య, గాదె నరసింహ ,శ్రీను, యాదయ్య, మల్లయ్య , తదితరులు పాల్గొన్నారు...



# శర్బనాపురం గ్రామానికి చెందిన కందుల విజయ్ కుమార్ కు ప్రొఫెసర్ గా పదోన్నతి



ఆలేరు మే 12 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని శర్బనాపురం గ్రామానికి చెందిన డాక్టర్.కందుల విజయ్ కుమార్ కు ప్రొఫెసర్ గా పదోన్నతి లభించింది.హైదరాబాదులోని ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అసోసియేట్ ప్రొఫెసర్ గా ప్రస్తుతం విధులను నిర్వహిస్తున్న విజయ్ కుమార్ కు ప్రొఫెసర్ గా పదోన్నతి కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వ కళాశాల విద్యా కమీషనర్ ఉత్తర్వులను జారీ చేశారు.ప్రో.విజయ్ కుమార్ తన ప్రాథమిక విద్యను శర్బనాపురం,కొల్లూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో,ఆరు నుండి పదవ తరగతి వరకు ఆలేరు జడ్పీ హైస్కూల్లో పూర్తి చేశారు.హైదరాబాద్ లోని మలక్ పేట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్,నారాయణగూడ భవాన్స్ న్యూ సైన్స్ కళాశాలలో డిగ్రీ, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాలలో ఎంఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ చదివారు.ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ లో పీహెచ్ డి పూర్తి చేసి డాక్టరేట్ అందుకున్నారు.అనంతరం అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ఉద్యోగంలో చేరి హైదరాబాద్ భవాన్స్ న్యూ సైన్స్,సిటీ కాలేజీలలో విధులను నిర్వహించారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గా,అకడమిక్ కోఆర్డినేటర్ గా,యుజిసి కోఆర్డినేటర్ గా ఆయా కళాశాలల్లో బాధ్యతలను కూడా చేపట్టి సమర్థవంతంగా నిర్వహించారు.25 సంవత్సరాల బోధన అనుభవం కలిగిన విజయకుమార్ నిరంతర విద్యారంగ కృషికి గుర్తింపుగా ప్రొఫెసర్ పదోన్నతి లభించింది.శర్బనాపురం గ్రామంలో బుచ్చయ్య,పెంటమ్మ దంపతులకు జన్మించి,పేదరికంతో ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని విద్యనే అభివృద్ధికి సాధనంగా ఎంచుకొని బహుముఖ కృషితో రాణించి ప్రొఫెసర్ స్థాయికి ఎదిగిన డాక్టర్.విజయ్ కుమార్ ను నాపలువురు స్థానిక ప్రజా ప్రతినిధులు,విద్యావేత్తలు,యువజన,స్వచ్ఛంద,ప్రజా సంఘాల ప్రతినిధులు,గ్రామస్తులు వారిని అభినందించారు.

# అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం..





తుర్కపల్లి, మే 12(నిజం చెపుతాం) : తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలోని స్వయంభు వెంకటగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో సోమవారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం కళ్యాణోత్సవంలో భాగంగా అమ్మవారిని, స్వామి వారిని ఎదురుకోలు కార్యక్రమాన్ని నిర్వహించి కళ్యాణ మండపానికి తీసుకొని వచ్చి వేద బ్రాహ్మణులు వేదమంత్రోచ్చరణాలతో కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు.శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఐలయ్య దంపతులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న లు పాల్గొని స్వామివారికి శ్రీ లక్ష్మీనరసింహస్వామి యాదగిరిగుట్ట దేవస్థానం వారు సమర్పించిన తలంబ్రాలు, పట్టు వస్త్రాలు, పూలదండలను అందజేశారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి భక్తులు ఓడిబియ్యాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం శ్రీ రామ భక్త భజన మండలి మల్లాపురం, శ్రీ శివరామకృష్ణ భజన మండలి వేల్పుపల్లి వారిచే భజన కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం రథోత్సవం, స్వామి వారి సేవ, ఊరేగింపు కార్యక్రమాన్ని వంశ పారంపర్య పూజారి రమాకాంత్ శర్మ, దేవాలయ కమిటీ సభ్యులు కల్లూరి వాసుదేవ రెడ్డి, గుంటి మహేష్ యాదవ్, కల్లూరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి, వెంకట నరసింహారెడ్డి, వేముల దశరథ, పల్లెపాటి కరుణాకర్, చంద్రహాస్, కొండపాక మహేష్, కర్రే రాజ్ కుమార్, ఉపేందర్, కరుణాకర్, చిలువేరు రవి ,చిన్న నరసింహారెడ్డి, ఆరుట్ల ఉదయ్ రెడ్డి, అన్నదాతలు కల్లూరి జగన్మోహన్ రెడ్డి, కల్లూరి సతీష్ రెడ్డి ,గ్రామస్తులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సుధ గాని హరి శంకర్ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, మాజీ ఎంపీపీలు బోరెడ్డి రామ్ రెడ్డి, బబ్బూరి రవీంద్రనాథ్ గౌడ్, నాయకులు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి ,ఏశ బోయిన రాజయ్య, డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించాలి

**-సిపిఎం డిమాండ్**

వలిగొండ మే 12 (నిజం చెపుతాం)మండలంలోని సంగెం గ్రామం నుండి పోచంపల్లి వెళ్లే రోడ్డు, చౌటుప్పల్, వర్కట్ పల్లి, భువనగిరి కి వెళ్లే మార్గంలో రోడ్లకు ఇరువైపులా భారీగా పెరిగి ప్రమాదాలకు కారణమవుతున్న చెట్ల కొమ్మలను తొలగించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సంగెం నుండి పోచంపల్లికి వెళ్లే రోడ్డు మార్గంలో మూలమలుపులను పరిశీలించారు. ఈ రోడ్డు మార్గాల్లో భారీగా చెట్ల కొమ్మలు పెరిగి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని గతంలో అనేకమంది ప్రయాణికులు ఈ రోడ్డు మార్గం ద్వారా ప్రయాణించి గాయాలపాలయ్యారని ప్రజల ప్రాణాలు పోకముందే అధికారులు వెంటనే స్పందించి ప్రమాదకరంగా మారిన చెట్ల కొమ్మలను తొలగించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించాలని ప్రజలు



ఇబ్బందులు పడకుండా తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శి భీమనబోయిన జంగయ్య, పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు సాయి రెడ్డి, పన్నాల పాండు రెడ్డి, చేగురి నరసింహ, గ్రామ మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీత వెంకటయ్య కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన ధైద రవీందర్

నకిరేకల్ మే 12( నిజం చెపుతాం) సోమవారం నకిరేకల్ మండలం తాటికల్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సీత వెంకటయ్య( పెద్ద మేతరి)వారి దశదిన కార్యక్రమంలో పాల్గొని వారు చిత్రపటానికి పూలమాల వేసి వారి కుటుంబానికి %=ూ% (5000) రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి ఓదార్చిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధైద రవీందర్ ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పోలగొని వెంకటేష్,కార్ యూకో యూనియన్ అధ్యక్షుడు జిల్లా ఆనంద్, జిల్లా మహేష్, జంజిరాల తిరుమలేష్, మాగి వినయ్, మాగి అజయ్, సీత మోహన్, జిల్లా జానయ్య, నాగరాజు గౌడు, మహేష్, గిరి, గణేష్,హరీష్, సైదులు, తదితరులు పాల్గొన్నారు



# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన తహసీల్దార్

**- రైతులుకొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సహకరించాలి- - తహసీల్దార్ అంబటి ఆంజనేయులు**

డిండి మే 12,నిజంచెపుతాం :డిండి మండల చెరకుపల్లి గ్రామము నందలి ఎఫ్ .ఎ.సి.యస్ పి. పి. సి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నేడు తనిఖీ చేసి తగు సూచనలు చేసిన తహసీల్దార్ ఆంజనేయులు తెలంగాణ రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం రైతన్నల వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను పెంపొందించడం కోసం,రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సంక్షేమ పథకాలు అందించడం చాలా సంతోషకరమైన విషయమని ఇందులో భాగంగా రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయడంలో కూడా రైతులు ఇబ్బంబంది పడకుండా వారికి సలహా సూచనలు ఇస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగాకుండా చూడాలని పి.పి. సి సిబ్బందికి సూచించారు. ఈ కేంద్రాములో 1600 బరువున్న సంచులు రవాణాకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు ప్రతిరోజూ ఈ



కేంద్రమునుండి 3 లారీల లోడ్ నింపావచ్చని తెలిపారు రైతులుతమ దాన్యమును తాలు, రాళ్ళురంగు మారిన దాన్యము లేకుండా శుబ్రపరచుకోవాలని తెలిపారు.

# ఘనంగా గౌతమ బుద్ధుని 2569వ జయంతి వేడుకలు

వలిగొండ మే 12 (నిజం చెపుతాం) గౌతమ బుద్ధుని జయంతి సందర్బంగా సోమవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని బుచ్చినెల్లి గ్రామంలో నూతన బుద్ద విగ్రహ ప్రతీష్టాపన చేసి జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు గుజ్జుక మల్లన్న, ఉపాధ్యక్షులు న్యాతకాని ఎల్లేష్, ప్రధాన కార్యదర్శి వంపు బాబురావు, జిల్లా ట్రైనింగ్ ఆఫీసర్ కూచిమల్ల నాగేష్, మార్సెల్స్ కాశమల్ల శేఖర్, వలమల్ల రత్నయ్య, బోడ విజయ్, దొంతుల రామచందర్, వంపు అశోక్ తేజ తదితరులు హాజరయ్యారు.



# ఘనంగా అన్నమయ్య జయంతి...

నేరేడుచర్ల, మే 12/నిజం చెపుతాం న్యూస్: తెలుగు పద కవితా పితామహుడు అన్నమయ్య జయంతిని, బుద్ధ పూర్ణిమ ను పురస్కరించుకోని సోమవారం నేరేడుచర్ల లయన్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి. డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, ప్రదాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి యూసుఫ్, సభ్యులు గుండా




సత్యనారాయణ , విశ్వనాథం, నాగార్జున, ఉపాధ్యాయులు యాదగిరి, నగేష్, రామావత్ నాగమణి, బాలు తదితరులు పాల్గొన్నారు .

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేరేడుచర్ల, మే 12 నిజం చెపుతాం న్యూస్: మండలంలోని దిర్శించర్ల 33/11 కేవిసబ్ స్టేషన్ పరిధిలోని 11 కేవి ఫీడర్ క్రింద నేడు విద్యుత్ సరఫరాలో13/5/2025 మంగళవారం అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఇంచార్జీ ఏఈ పందిరి శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఫీడర్ పరిధిలోని విద్యుత్ లైన్ల క్రింద ఉన్న చెట్ల కొమ్మల తొలగింపులో భాగంగా ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో నిలిపివేస్తున్నట్లు తెలిపారు. కావున వినియోగదారులు సహకరించాలని కోరారు.

# సమస్యలు పరిష్కరించేంతవరకు మిశ్రమించని నాయకురాలు పశ్య కన్నమ్మ



హుజూర్ నగర్ మే 12 నిజం చెపుతాం న్యూస్ ప్రజా సమస్యలు పరిష్కరించేంతవరకు క్షేత్రస్థాయి నుంచి వెనకడుగు వేయకుండా మిశ్రమించకుండా ఉద్యమించిన కమ్యూనిస్టు నాయకురాలు పశ్య కన్నమ్మ అని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ,కొత్తగూడెం ఎమ్మెల్యే రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర ప్రెస్ అకాడమీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి లు అన్నారు. సోమవారం స్వాతంత్ర్య సమరయోధురాలు, తెలంగాణ సాయిధ రైతాంగ వీరనారి పశ్యకన్నమ్మ సంతాప సభలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరినైనా లెక్క చేయని మనస్తత్వం, నిర్బంధాలకు భయపడని వ్యక్తిత్వం, పోరాట కుటుంబ నేపథ్యం కన్నమ్మ సొంతమన్నారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం, మహిళల హక్కుల సాధన కోసం, వారి ఆర్థిక స్వాలంబన కోసం కృషిచేసిన ధీరవనిత కన్నమ్మ అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం తుది వరకు కమ్యూనిస్టుగా జీవించి సమ సమాజ స్థాపనలో అమరులయ్యారన్నారు.ఆమె ఆశయాలు, పోరాటం ఏనాటికి సిపిఐ మర్చిపోతున్నారు. ఆమె చేసిన అనేక సేవలను వక్తలు కొనియాడారు.కార్యక్రమంలోసిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్యపద్మ, అక్కినేని వనజ, భావం హేమంత రావు, జాతీయ మహిళా సమాఖ్య జాతీయ కార్యదర్శి రజని, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, రైతాంగ పోరాట నాయకుడు దొడ్డ నారాయణరావు, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి ప్రసాద్, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హేమంతరావు, రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఉస్తేల సృజన, రంగారెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి, గంగాభవాని, యల్లావుల రాములు, గుండు వెంకటేశ్వర్లు, ప్రేమ్ పావని, అమీనా, సదాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ కళ్యాణోత్సవ వేడుక



హుజూర్ నగర్ మే 12 నిజం చెపుతాం కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి భక్తుల పాలిట కొంగు బంగారమైన శ్రీ గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ కళ్యాణ మహోత్సవ వేడుకను సోమవారం కన్నుల పండుగగా నిర్వహించారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధి దద్దనాల చెరువులో ఆతుకూరి వెంకటప్పయ్య పొలములో వెలసి ఉన్న శ్రీ గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవ వేడుకను మేళతాళాలతో డప్పుల మోతలతో ఘనంగా నిర్వహించినట్లు పురోహితులు ఆతుకూరి సందీప్, గోపి తెలిపారు. మొక్కితే వరాలిచ్చే గోపయ్య సమేత తిరుపతమ్మ తల్లి కళ్యాణ మహోత్సవ వేడుకకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు తిరుపతమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవ వేడుకను భక్తులకు అమ్మవారి అనుగ్రహం లభించే ఒక గొప్ప అవకాశంగా భావిస్తారు. సుమారు 1000 మందికి అన్నదానం ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చావా ప్రసాద్, జక్కుల శంబయ్య, దండు ప్రసాద్, జక్కుల లింగయ్య రాజమల్లు, తండు శీను ఆతుకూరి మల్లయ్య ఆతుకూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు


# మే 20న దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంద్ ను జయప్రదం చేయండి...

**- సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్**



గరిడేపల్లి మే 12 (నిజం చెపుతాం) సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ హుజూర్నగర్ డివిజన్ ప్రజాసంఘాల సమావేశం గరిడేపల్లి మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో నాగన్న అధ్యక్షతన జరిగింది. సోమవారం రోజు జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఈనెల 20న దేశవ్యాపిత సార్వత్రిక సమ్మె ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు. సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్ కె ఎం) ఆధ్వర్యంలో గ్రామీణ భారత్ బంద్ నిర్వహించాలన్నారు. సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, నాలుగు లేబర్ కోడ్ ను రద్దు చేయాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ పరిశ్రమల అమ్మకాన్ని ఆపాలని, కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. రైతులకు మద్దతు ధర చట్టం చేయాలని, పాత అప్పులు రద్దు చేయాలని, రైతులకు నష్టం చేసే అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని, ఉపాధి హామీ పని రోజులు 200 పెంచాలని రోజు కూలి 600 రూపాయలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా తదితర డిమాండ్లతో మే 20 జరిగే సార్వత్రిక సమ్మె గ్రామీణ బంద్కు పెద్ద ఎత్తున కార్మికులు, రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా అధ్యక్షులు పోటు లక్ష్మయ్య, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కామల నవీన్, అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి వీ నరసింహారావు, పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి, ఐఎఫ్టియు జిల్లా నాయకులు కామల్ల శ్రీను, నాగయ్య, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గ్రామ కార్యదర్శి మేకల కనకారావు, సీనియర్ నాయకులు అంజయ్య, పివైఎల్ నాయకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత...



పాలేరు, మే 12 ( నిజం చెపుతాం న్యూస్)పాలేరు నియోజక వర్గం నేలకొండపల్లి మండలం నాచేపల్లి గ్రామానికి చెందిన రేగళ్ల పిచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో భాదపడుతూ మరణించారు.గ్రామ నాయకులు ద్వారా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహా నిర్మాణ,సమాచార శాఖల మంత్రివర్యులు "గౌ" శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మండల నాయకులను పంపించి ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి స్థానిక నాయకుల ద్వారా మృతుని కుటుంబ సభ్యులకు రూ.10,000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి మృతుని కుటుంబానికి అండగా ఉంటామని,వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు, నెల్లూరి భద్రయ్య, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు బొడ్డు బొందయ్య, దేవరపల్లి శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచు మామిడి వెంకన్న, బీసీ సెల్ మండల అధ్యక్షులు గుడిబోయిన వెంకటేశ్వర్లు, కుక్కల హనుమంతరావు, నాచేపల్లి మాజీ ఎంపీటీసీ మక్తాల రామకృష్ణ, సొసైటీ ఉపాధ్యక్షులు రేగళ్ల రవి, సీనియర్ నాయకులు రాయల రాజేందర్, మందడి వెంకటేశ్వర్లు, గట్టిగొండ్ల వెంకటేశ్వర్లు, ఇనుకొండ చిన్న లక్ష్మణ్, ప్రజలు తదితరులు పాల్గిన్నారు.

# సమ్మర్ క్యాంపుపై ఆసక్తి కనపరుస్తున్న విద్యార్థులు



గరిడేపల్లి మే 12 (నిజం చెపుతాం) గరిడేపల్లి మండలంలోని గరిడేపల్లి, కీతవారిగూడెం, పోనుగోడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల్లో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపుకు విశేషమైన ఆదరణ లభిస్తుందని మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ అన్నారు. రోజువారి సందర్శనలో భాగంగా సోమవారం రోజు గరిడేపల్లి, కీతవారిగూడెం, పోనుగోడు పాఠశాల లలో సమ్మర్ క్యాంపులను సందర్శించారు. ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయురాలు ఎం సువర్ణ, నర్స కుమారి, ఇన్స్ట్రక్టర్ ధనమ్మ, అంబేద్కర్, బాబు, సీఆర్పీలు రామకృష్ణ, అశోక్ కుమార్, వెంకటేశ్వర్లు, రాములు, ఉమా, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లిలో మరో చారిత్రక ఆధారం లభ్యం



పాలేరు, మే12 ( నిజం చెపుతాం న్యూస్ ) ఇప్పటికే అనేక చారిత్రక ఆధారాలకు ఆలవాలమైన నేలకొండపల్లిలో వెతుకుతున్న కొద్దీ మరిన్ని ఆనవాళ్ళు లభ్యం అవుతున్నాయి. బౌద్ధస్థూపానికి దగ్గరలోని పొలలలో భూమిలోపటికి కూరుకుపోయిన నలుపలకల రాతిస్థంభం ఒకటి కొత్తతెలంగాణ చరిత్ర బృందం కో కన్వీనర్ కట్టాశ్రీనివాస్, మరియు పసుమర్తి శ్రీనివాస్ గార్ల పరిశీలనలో వెలుగులోకి వచ్చింది. భూమిపైన రెండు అడుగుల ఎత్తు అడుగున్నర వెడల్పు ఎనిమిది అంగుళాల మందం వున్న ఒక రాతిఫలకం పైన శాసనాలలో కనిపించే చిహ్నాలు కనిపిస్తున్నాయి. కాకతీయుల కాలంలో శైవానికి సంభందించిన ఢమరుక చిహ్నం, త్రిశూల చిహ్నంతో పాటు సూర్యచంద్రుల చిహ్నాలు వున్నాయి. వివిధ శాసనాలలో దానాదుల సందర్భాలలో ఆచంద్రార్కం నిలబడి వుండాలి అనే ఉద్దేశ్యంతో సూర్యచంద్రులను చెక్కే వారు. అటువంటి చిహ్నాలతోనే ఈ శిలాపలకం లోని ముఖ ఫలకం వుండటంతో ఈ రాతిబండను భూమిలోనుంచి బయటికి తీసి పరిశీలించినట్లయితే ప్రాచీన కాలపు శాసనాలేమైనా దొరికే అవకాశం వుండొచ్చని పరిశీలకులు భావిస్తున్నారు. ప్రస్తుతం పొలాలలో కోతలు పూర్తి అయిన ప్రొక్లెయినర్ వెళ్లడానికి అనుకూలంగా వున్న పరిస్థితుల్లోనే దీన్నీ పెకలించి లోపటశాసనం వంటిది వున్నదా లేదా అనే విషయాలను పరిశీలించగలిగే అవకాశం వుంది. ఇప్పటికే వివిధకాలాలకు చెందిన అనేక శాసనాలు నేలకొండపల్లిలో దొరికివున్న నేపధ్యంలో మరొ కొత్త శాసనం దొరకడం చరిత్రలో కొత్త కోణాలు వెలుగులోకి రావడానికి అవకాశం వుంటుందని ఆశిస్తున్నారు.

# మరణించిన వారి కుటుంబాలకు పది వేలు అందజేత

**- మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని హామీ**



పాలేరు, మే 12 ( నిజం చెప్పుతాం న్యూస్ ) నేలకొండపల్లి లో ఇటీవల మరణించిన వారి కుటుంబాలకు రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పది వేల రూపాయలు ఆర్థిక సాయం చేస్తానని ప్రకటించారు. ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు మృతుల కుటుంబాలకు స్థానిక నాయకులు తో పది వేల సహాయాన్ని అందజేశారు. మృతి చెందిన వారి కుటుంబాలకు అండగా ఉంటామని వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు, నెల్లూరి భద్రయ్య, బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, రాయపూడి నవీన్, కుక్కల హనుమంతరావు, వేగినాటి లక్ష్మీ నరసయ్య, లక్కం కొండలు, వెంకటేశ్వర్లు, కడియాల నరేశ్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ ఆఫ్రికా వారిచే టాక్టర్ రేట్ పొందిన హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డా. చిన్న ఏసు



తల్లాడ మే 12 (నిజం చెప్తాం) ఖమ్మం జిల్లా తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామానికి చెందినటువంటి తేల్లూరి చిన్న ఏసు గత నాలుగు సంవత్సరాల నుండి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ డాక్టర్ బొడ్డపాటి దాసు గారి సారాధ్యంలో మానవ హక్కులు చట్టాలు పై అంగనవాడి ఆశ వర్కర్లకు గ్రామ దీపికలకు కాలేజీలలో స్కూళ్లలో అవగాహన సదస్సులు పెట్టుచున్న క్రమములో ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు స్వచ్ఛంద సేవ చేసేవారు గుర్తించి 28 ప్రభుత్వ కమిటీలలో మరియు 20 అవార్డ్స్ తీసుకోవటం జరిగినది అదేవిధంగా ఈరోజు మాతృ దినోత్సవ సందర్భంగా గుడ్ సెమిరేటిన్ గ్లోబల్ ఫీస్ అకాడమీ వారు చికాకు సౌత్ ఆఫ్రికా వారు గుర్తించి మన ఫౌండేషన్ అధినేత చక్రవర్తి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ బొడ్డపాటి దాసు సంకల్పంతో ఈరోజు నాకు డాక్టర్ రేట్ ఇవ్వటం జరిగింది నేను చేసే ఈ కార్యక్రమాలను గుర్తించి పెద్దలు నాకు డాక్టరేట్ పట్టా ఇచ్చినందుకు నేను చాలా సంతోషపడుతున్నాను అదేవిధంగా రాబోయే రోజుల్లో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ముందుకు నడిచే విధంగా పనిచేస్తానని తెలియజేస్త

# సౌత్ ఆఫ్రికా నుండి డాక్టర్ రేట్ పొందిన నేషనల్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ ఎనుముల రుక్మిణి యాదవ్..





తల్లాడ మే 12 (నిజం చెప్తాం) ఈరోజు ఖమ్మం జిల్లా కల్లూరు గ్రామం నుండి ఎనుముల రుక్మిణి గత నాలుగు సంవత్సరాల నుండి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ లో నేషనల్ ప్రెసిడెంట్ అండ్ ఫౌండర్ డాక్టర్ బొడ్డపాటి దాసు సారథ్యంలో మానవ హక్కులపై చట్టాలపై అంగనవాడి ఆశ వర్కర్ గ్రామ దీపకులకు అవగాహన సదస్సు కల్పిస్తున్న సమయంలో గవర్నమెంట్ వారు గుర్తించి నంది అవార్డ్స్ ఝాన్సీ లక్ష్మీబాయి మదర్ తెరిసా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తదితర 30 రకాల అవార్డ్స్ మరియు 22 గవర్నమెంట్ కమిటీలలో కూడా తీసుకోవడం జరిగినది అదేవిధంగా మాతృ దినోత్సవం సందర్భంగా గుడ్డు సమరిటన్ గ్లోబల్ ఫీస్ అకాడమీ వారు చికాగో సౌత్ ఆఫ్రికా వారు వర్క్ చేస్తున్న ఆర్గనైజేషన్ గుర్తించి మన ఫౌండేషన్ అధినేత చక్రవర్తి హ్యూమన్ రైట్స్ పౌండేషన్ డాక్టర్ బొడ్డపాటి దాసు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు సమాజం పట్ల పనిచేసేవారు వారి చేతుల మీదగా ఈరోజు విజయవాడ పట్నం ముందు నాకు డాక్టరేట్ పట్టా ఇచ్చినందుకు చాలా సంతోషకరంగా ఉంది అని తెలియజేస్తున్నానుహ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ముందుకు తీసుకు వెళ్తానని తెలియజేస్త

# కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**- పాల్గోన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..**



పాలేరు, మే 12 ( నిజం చెపుతాం న్యూస్)ది.12.05.2025 ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని యంపిడిఓ కార్యాలయం నందు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి,షాదీముభారక్ చెక్కులను రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# న్యూ పటేల్ నగర్ లో పర్యటించిన అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్...



అంబర్పేట్: మే 12( నిజం చెపుతాం )ఈ సందర్భంగా స్థానిక బస్తీ ప్రజల తో కలిసి కార్పొరేటర్ న్యూ పటేల్ నగర్ లో పర్యటించి స్థానికంగా డ్రైనేజ్ సమస్య ఉండటం తో సంబంధిత అధికారుల ను పిలిపించి నూతన డ్రైనేజ్ పైప్ లైన్ కోసం కావలసిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలియజేశారుకార్పొరేటర్ స్థానిక బస్తి ప్రజలతో మాట్లాడుతూ వీలైనంత త్వరగా నూతన డ్రైనేజ్ పైప్ లైన్ ఏర్పాటు చేయిస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్, బిఆర్ఎస్ పార్టీ అంబర్ పెట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జాఫర్, ధరమ్,వినయ్, తదితరులు పాల్గొన్నారు

# శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన భోర్కాడే హేమంత్ సహదేయోరావు



శేరిలింగంపల్లి, మే 12 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ గా నూతనంగా నియమింపబడిన భోర్కాడే హేమంత్ సహదేయోరావు (ఐ.ఏ.ఎస్) ని గ్రేటర్ హైదరాబాద్ బిఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.అనంతరం జోనల్ కమిషనర్ భోర్కాడే హేమంత్ సహదేయోరావు (ఐ.ఏ.ఎస్) తో సమావేశమై పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జోనల్ కమిషనర్ తో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కే ఎన్ రాములు, స్వామినాథ్, సురేష్, గడ్డం శ్రీనివాస్, సాయి నందన్ ముదిరాజ్, బుయ్య మలేష్ గౌడ్, సురేష్ యాదవ్, ఆర్.జమ్మయ్య, పవన్ మారాజు, శంకర్, ప్రవీణ్ యాదవ్, రాకేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోర్ లేబర్ కోడ్ లను రద్దు చేయాలి...

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు డిమాండ్**



షాద్ నగర్ మే 12 (నిజం చెపుతాం )నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు డిమాండ్ చేశారుఈ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మే 20న జరిగే సార్వత్రిక సమ్మె గోడ పోస్టర్లను నేడు షాద్నగర్ బస్టాండు కూడలిలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం శ్రీను ఆధ్వర్యంలో జరిగిన పోస్టర్ విడుదల కార్యక్రమానికి పర్వతాలు ముఖ్యఅతిథిగా విచ్చేసి పోస్టర్లను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లోకి మార్చి కార్మికులకు హక్కులు లేకుండా చేయడానికి నిరసిస్తూ మే 20న సార్వత్రిక సమ్మెను అఖిల భారత కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆ సమ్మెలో కార్మికులు విస్తృతంగా పాల్గొని కోల్పోయిన చట్టాలను తిరిగి పొందడానికి జరిగే పోరాటంలో కార్మిక వర్గం విజయం సాధించాలని ఆయన పిలుపునిచ్చారుదేశంలో రోజురోజుకు నిత్యవసర వస్తువుల ధరలు ఇతర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు కొనుగోలు చేసే పరిస్థితి లేకుండా పోయిందని ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని ఆయన విమర్శించారుఅధిక ధరలు ఉద్యోగ భద్రత లేకపోవడం చాలీచాలని జీతాలు కార్మికుల తీవ్రంగా కలచివేస్తుందని ఆయన అన్నారు ఇలాంటి పరిస్థితుల్లో జరిగే సమ్మెను కార్మిక వర్గం విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి లింగం నందిగామ మండల కార్యదర్శి గడ్డం జంగయ్య కేశంపేట మండల కార్యదర్శి ఎం గోవిందు ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్య వారదులు నర్సులు...

**- సేవకు ప్రతిరూపం నర్సులు**
**- కేక్ కట్ చేసి సెలెబ్రేషన్స్ చేసిన నర్సులు**



తలమడుగు మే 12( నిజం చెపుతాం ప్రతినిధి ): అంతర్జాతీయ నర్సుల దినోత్సవన్ని తలమడుగు మండల కేంద్రం లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఘనంగా నిర్వహించారు అంతకు ముందు నర్సలందరు కేక్ కట్ చేసి ఒకరికి ఒకరి తినిపించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్బంగా డాక్టర్ హరీష్ మాట్లాడుతూ నర్సులు ప్రజల ఆరోగ్య సంరక్షణకు వెన్నెముకలాంటివారనీ కరుణతో సమానత్వము తో కూడిన సంరక్షణ ఆరోగ్య అవగాహన ప్రదాతలులని అన్నారు వృత్తి నైపుణ్యంతో సేవ గుణం కలగిన వారనీ నర్సులు వైద్యుడికి రోగికి మధ్య ఆరోగ్య వారధులుగా నిలబడ్డ మానవతా మూర్తులు నర్సులు వైద్యుడు రోగనిర్ధారణ చేస్తే చికిత్స యొక్క అసలు బాధ్యత నర్సుపై ఆధారపడి ఉ ంటుంది నర్సింగ్ సిబ్బంది లేకపోతే వైద్య సౌకర్యాలు ఎక్కడికీ అక్కడ నిలిచి పోతాయని నర్సుల నిబద్ధత ధైర్యంను మనం అందరం అందరు మెచ్చుకోవాల్సిందే అని నర్సులు మానవాళికి ఆరోగ్యాన్ని అందిసస్తూ సేవకు మాతృత్వానికి ప్రతీక గా నర్సులు తెల్లని దుస్తులు తలపై టోపీ ధరించి చెరగని చిరునవ్వు ఆప్యాయమైన పలకరింపు నిస్వార్థంతో సేవ చేసి రోగాన్ని తగ్గిస్తారు అని కకావికలమైన జీవితాలకు ప్రేమ పూర్వక సేవలు అందించే ప్రేమమూర్తులు మనిషి జననం నుంచి మరణం వరకు ఏదో ఒక దశలో సేవ అందిసస్తూనే ఉ ంటారు అని అన్నారు ఈ కార్యక్రమం లో స్టాఫ్ నర్సులు సత్యాశీల అనిత సాధన లత సువర్ణ సుజాత పిహెచ్ఎన్ నిర్మల కుమారి తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్య సంరక్షణలో నర్సుల కృషి మరువలేనిది

**- బిజెపి రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్**



శేరిలింగంపల్లి, మే 12 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హాఫీజ్ పేట్ డివిజన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ లో అంతర్జాతీయ నర్సుల దినోత్సవ సందర్భంగా బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ మైనార్టీ మోర్చా నాయకులు ఎండీ.సలీం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ పాల్గొని డాక్టర్లకు,నర్సులకు సత్కరించారు.ఆయన మాట్లాడుతూ....ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసేచేతులు మిన్న అంటారు. అనారోగ్యం బారిన పడి ఆస్పత్రుల్లో చేరిన వారికి సేవలు చేసే చేతులు ఏవైనా ఉంటే అవి సేవామయులైన నర్సుల చేతులే. మానవ సేవే మాధవ సేవ అంటారు. అలా మానవ సేవ ద్వారానే తమ జీవితాన్ని సార్థకం చేసుకుంటున్న వారు నర్సులు. అయిన వారు కూడా ముట్టుకోవటానికి ఇబ్బంది పడినా, ఏ మాత్రం సంబంధం లేని నర్సులు సేవలు అందిస్తున్నారు. కరోనా అనగానే అల్లంత దూరం పారిపోయే కుటుంబ సభ్యులున్న నేటి రోజుల్లో కరోనా రక్కసి చేతిలో విలవిలలాడుతున్న వారికి నర్సులు అందిస్తున్న సేవలు ఎనలేనివి కొనియాడారు.అలాగే ఆసుపత్రిలో 24గంటలూ రోగి పడకవద్దే ఉండి చిరునవ్వుతో వైద్య సేవలందిస్తూ వ్యాధి నుంచి రోగి కోలు కోవటంలో నర్సులు కీలకపాత్ర పోషిస్తారు. అనారోగ్యంతో ఉన్న వారిని సొంతవారే ఈసడించుకుంటున్న నేటి దినాల్లో రోగులకు ఆప్యాయంగా సేవలు అందిస్తూ మానవత్వపు విలువలున్నాయని నిరూపించుకుంటుంది నర్సులు మాత్రమే అనటంలో ఎలాంటి అతిశయోక్తిలేదు అని అన్నారు. వైద్యరంగంలో కీలకమైన నర్సు వృత్తిని అంకిత భావంతో, ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రజల ఆరోగ్య రక్షణలో సేవలందిస్తున్న నర్సులందరికీ శతకోటి కృతజ్ఞత వందనాలు తెలియజేసి వారికి అంతర్జాతీయ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే హాస్పిటల్ ను సందర్శించి పలు సమస్యలను గుర్తించి త్రాగునీటి మరియు శానిటేషన్ సమస్యలను పరిష్కరించారు.అలాగే మిగితా సమస్యలను కూడా పరిష్కరిస్తానాని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష , బీజేపీ జిల్లా నాయకులు బాబు రెడ్డి , పవన్, దేవేందర్ దాస్ , రాజ్ దీప్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో ఎమ్మెల్యే , నేతల శ్రమదానం





జన్నారం,మే 12 (నిజం చెపుతాం న్యూస్): పాదయాత్ర చేసి ప్రభుత్వాసుపత్రిలో ఎఐసీసీ జాతీయ కన్వీనర్,ఎమ్మెల్యే, రాష్ట్ర చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు,నేతలు నేటి ఉదయం 7 గంటలకు శ్రమదానం చేశారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం ఉదయం ఏఐసీసీ జాతీయ కన్వీనర్ రాహుల్ బాల్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బిల్లయ్యానాయక్, రాష్ట్ర జీసీసీ చైర్మన్ కోట్నాక తిరుపతి, ట్రైనింగ్ క్యాంప్ ఇంచార్జి రానా ప్రతాప్, తదితరులంతా మూడు రోజుల్లో శిక్షణలో ఉన్న ఆదివాసీలంతా శ్రమదానం చేశారు.ముందుగా హరిత రిసార్ట్ ఆవరణలో కార్యక్రమంలో ఉన్న ఆదివాసీలంతా యోగ కార్యక్రమం చేశారు.ఆ తరువాత మండల కేంద్రంలోని హరిత రిసార్ట్ నుంచి స్థానిక అంబేద్కర్ విగ్రహం మీదుగా పాదయాత్రగా ఆసుపత్రి వరకు వెళ్లారు.ఆ తర్వాత ఆస్పత్రి ఆవరణలో ప్లాస్టిక్ పరికరాలను, చెత్తను తొలగించి వారంతా శ్రమదానం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారులు గోల్కొండ ఉమాశ్రీ, గంగాదేవి,పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ బి.కోటియానాయక్, రాష్ట్ర నాయకులు మల్లేశ్వరి శ్రీకాంత్, శ్రీను,వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్, వైస్ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ,ఫసిహుల్ల,పొనకల్ సింగల్ విండో చైర్మన్ అల్లం రవి, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముజఫర్, మాణిక్యం,పార్టీ గిరిజన విభాగం జిల్లా అధ్యక్షుడు అజ్మీర నందునాయక్,పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, పార్టీ సీనియర్ నేతలు జి.మోహన్ రెడ్డి,ఎం.రాజశేఖర్, సయ్యద్ ఇసాక్, ముత్యం రాజన్న,మచ్చ శంకరయ్య, ముత్యం సతీష్,రాజన్న యాదవ్, సుధీర్ కుమార్,సుధాకర్ నాయక్,గంగన్నయాదవ్,టౌన్ ప్రెసిడెంట్ రమేష్, మౌలానా, ఇందన్న,హజార్,సాగర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 2008-09 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం




జన్నారం , మే 12 , (నిజం చెపుతాం న్యూస్): 2008-09 బ్యాచ్ 10వ తరగతి రీయూనియన్ ఈ రోజు %గ్రామ% ఇందనపల్లి లో గత ఆదివారం 11మే 2025 న విజయవంతంగా నిర్వహించబడింది. విద్యార్థులు మరియు గౌరవనీయ గురువులు కలిసి ఈ ప్రత్యేక రోజును మరింత గుర్తుండిపోయేలా చేసుకున్నారు. మధుర జ్ఞాపకాలను పంచుకుంటూ మరియు జీవితాంతం నిలిచే అనుబంధాలను గుర్తుచేస్కుంటూ ఈ కార్యక్రమం జరగింది.ఈ కార్యక్రమంలో మా గౌరవనీయ గురువులు సత్యనారాయణ సర్ (ఇంగ్లీష్), విజయకుమార్ సర్ (బయాలజీ), కుమార్ సర్ (ఫిజిక్స్), నారాయణ సర్ (క్రీడలు), రజని మేడం (సాంఘీక శాస్త్రం), హనుమంతరావు సార్ (మాథమాటిక్స్ )మరియు మా హెడ్ మాస్టర్ గంగన్న సర్ గారు పాల్గొన్నారు.ప్రతి గురువు కూడా కార్యక్రమంలో మాట్లాడి, తమ అనుభవాలను మరియు విద్యార్థుల పట్ల ఉన్న ప్రేమను పంచుకున్నారు. గురువుల ప్రసంగాలు అందరికీ స్ఫూర్తిని కలిగించాయి మరియు వారికి కృతజ్ఞతలు తెలియజేయడానికి ఇది ఒక చక్కటి సందర్భమైంది.విద్యార్థులు పునఃకలిసిన ఈ రోజు ఒక ప్రత్యేక వేడుకగా నిలిచిపోయింది. పాత జ్ఞాపకాలను పంచుకుంటూ, సంభాషణలుతో పాటు గురువులకు ప్రత్యేక గౌరవ సత్కార కార్యక్రమం నిర్వహించబడింది. ఆత్మీయత, నవ్వులు, మరియు ఆనందకరమైన వాతావరణం ఈ కార్యక్రమాన్ని మరింత ప్రత్యేకం చేసింది.ఈ రీయూనియన్ విజయవంతంగా నిర్వహించడంలో భాగస్వామ్యమైన ప్రతీ విద్యార్థి కృతజ్ఞతలు తెలియచేసారు.2008-09 బ్యాచ్ అనుబంధాలు మరియు గురువుల పట్ల గౌరవం ఈ సందర్భంగా మరింత బలపడింది.

# వైభవం గా దుర్గామాత ఆలయ వార్షికోత్సవము

**- పెద్ద ఎత్తున హాజరైన భక్తులు**
**- అన్ని ఏర్పాట్లు చేసిన కమిటీ సభ్యులు**





తలమడుగు మే 12 ( నిజం చెపుతాం ప్రతినిధి ): కొత్తూరు గ్రామం లో గల శ్రీ నవశక్తి దుర్గామాత ఆలయ 15 వా వార్షికోత్సవము ఆలయ వ్యవస్థపకులు దుర్గామాత సేవకుడు శ్రీ సుభాష్ మహారాజ్ ఆధ్వర్యంలో వైభవం గా నిర్వహించారు వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఉదయము నుండే ఆలయం లో అఖండ దీపారాధన ధ్వజారోహన నవగ్రహది పూజలు నిర్వహించి దుర్గామాత కు నవ కళాశాల తో అభిషేక అలంకరణ మరియు యజ్ఞం నీ నిర్వహించారు వేద మంత్రాల మధ్య శివ పార్వత్తుల కల్యాణన్ని కన్నుల పండగ గా విశేషమైన భక్తుల మధ్య వేడుకగా జరిపారు పెద్ద ఎత్తున భక్తులు కుటుంబం సమేతంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు దుర్గామాతకు నైవేద్యాలు సమర్పించరు భక్తి శ్రద్ధలతో అమ్మవారి నీ స్మరిస్తూ అందరిని చల్లంగా చూడాలని వేడుకున్నారు అలాగే నాయకులు అధికారులు అమ్మవారిని దర్శించుకున్నారు మండల కేంద్రం తో పాటు మహారాష్ట్ర నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరు అయ్యారు అనంతరం మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో శివ రెడ్డి కళ్యాణ్ రెడ్డి జాలం సంతోష్ నారాయణ్ రెడ్డి గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపితే చర్యలు

**- ఎస్సై రాజ వర్ధన్**



జన్నారం , మే 12 , (నిజం చెపుతాం న్యూస్): జన్నారం మండలంలోని పలు గ్రామాలలో గల వాహనదారులు ఎవరైనా తమ వాహనాలకు ముందు వెనుక సరైన నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జన్నారం ఎస్సై గుండేటి రాజ వర్ధన్ స్పష్టం చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా,ట్రిపుల్ రైడింగ్,సెల్ ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడంతోపాటు అలాగే మైనర్లు డ్రైవింగ్ చేసినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.రోడ్ సేఫ్టీ నిబంధనలను పాటించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు.వాహనాన్ని నడిపే వ్యక్తికి తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని అలాగే వాహనానికి సంబంధించిన అన్ని రకాల కాగితాలు తప్పకుండా వెంట ఉ ంచుకోవాలన్నారు.

# తుర్కపల్లి భూలక్ష్మమ్మ దేవిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 12(నిజం చెపుతాం)ఃనారాయణఖేడ్ మండలం తుర్కపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న భూ లక్ష్మమ్మ జాతర కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆయన మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజక వర్గ ప్రజలు అందరు ఆయురారోగ్యాలతో పడి పంటలతో సుఖ సంతోషాలతో ప్రజలు రైతులు వుండాలని భూలక్ష్మి దేవి కి పూజలు చేసి అమ్మవారిని ప్రర్తించనని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు మాజీ ఎమ్మెల్యే గారిని ఆయన వెంట వచ్చిన నాయకులకు భక్తులకు నారాయణఖేడ్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుర్కపల్లి మాజీ సర్పంచ్ శ్రవంతి పరమేశ్వర్ వారిని పూలమాల శాల్వల తో ఘనంగా సన్మానించారు వారితోపాటు మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు కుమ్మరి పరమేష్, విట్టల్ రావు పటేల్, బన్సిలల్,మాజీ ఎంపీటీసీ ముజామిల్, మల్గొండ, మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్, మాజీ కోఆప్షన్స్ సభ్యులు సలీం, అబ్బు,గ్రామ పార్టీ అధ్యక్షులు భూమయ్య,నాయకులు ,చింటూ నరేష్, గోవిందు తుకారాం,కమ్మరి జ్ఞానేశ్వర్,మంగలి సంతు, శ్రీనివాసరెడ్డి,విఠల్ గౌడ్,చింతలపల్లి ఎల్లగౌడ్, గైనికడి మల్లగౌడ్,హరీష్ గౌడ్,మంగలి అంబదాస్,, కమ్మరి భూమయ్య, సాతిని వీరయ్య,లింగంపల్లి సుధాకర్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాలనుండి వచ్చిన భక్తులు తదితరులు ఉన్నారు.

# ఖైదీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది





**- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,**
**- చర్లపల్లి జైల్లో ఖైదీల పాటలు పోటీల ముగింపు కార్యక్రమానికి హాజరైన మంత్రి శ్రీధర్ బాబు ,పరమేశ్వర్ రెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 12 ( నిజం చెపుతాం )ఖైదీల సత్ప్రవర్తనకు జైళ్ల అధికారులు అంకితభావంతో పనిచేయాలని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఖైదీల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ఎల్లవేళలా కట్టుబడి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జైళ్లలోని ఖైదీల పాటల పోటీలు చర్లపల్లి సెంట్రల్ జైల్లో జరిగాయి. పాటల పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఐటి పరిశ్రమ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో పాటు ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి ,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రేష్ యాదవ్ ,చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ,రాష్ట్ర జైళ్ల శాఖ డిజి సౌమ్య మిశ్రా ,ఐజీలు వై. రాజేష్ ,మురళి బాబు పాల్గొన్నారు. కార్యక్రమంలో చర్లపల్లి జైల్ సూపర్ డెంట్ నవాబు శివకుమార్ గౌడ్, వరంగల్ రేంజ్ డీఐజీ సంపత్, చర్లపల్లి ఖైదీల వ్యవసాయ క్షేత్రం సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, మాజీ సుపరిండెంట్లు డి రామచంద్రం, మాజీ డిఐజి ఎమ్మార్ భాస్కర్, కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి , సీతారాం రెడ్డి, సింగిరెడ్డి వెంకట్ రెడ్డి ,కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

# బండారి నివాసంలో కేటీఆర్‌ను కలిసిన కార్పొరేటర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 12 (నిజం చెపుతా%శీ%)ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యుడు బండారి లక్ష్మారెడ్డి సోదరుడు బండారి రాజిరెడ్డి ఇటీవల మరణించిన నేపథ్యంలో, వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు బీఆర్ఎస్ పార్టీ నాయకులు.



# నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడుదాం...




**- మే 20 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి**
**- సిఐటియు చెన్నారావుపేట మండల కన్వీనర్ జన్ను రమేష్**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మే 12 (నిజం న్యూస్) చెన్నారావుపేట మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు (సెంట్రల్ ఆఫ్ ఇండియాన్ ట్రేడ్ యూనియన్స్) చెన్నారావుపేట మండల కన్వీనర్ జన్ను రమేష్ ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను ,మోడీ పాలనలో పోరాడుతూ కాపాడుకోవలసిన గత్యంతరం ఏర్పడిందన్నారు. కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ను దొడ్డిదారిలో ఆమోదించుకొని అమలు చేయజూస్తుందన్నారు. కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకురావడం యాజమాన్యాల కొమ్ము కాయడమే అన్నారు. లేబర్ కోడ్స్ అమలయితే కార్మికులు సంఘం పెట్టుకోవడానికి సమ్మె చేయడానికి హక్కులు కఠినతరం అవుతాయన్నారు. ఎనిమిది గంటల పని దినం పోయి 12 గంటల పని దినం వస్తుందని, కార్మికుల హక్కులు కాలరాయపబడి దుర్భర పరిస్థితులలోకి నెట్టబడతారన్నారు. కాబట్టి లేబర్ కోడ్స్ రద్దు కోసం దేశవ్యాప్తంగా అన్ని ఉద్యోగ, వ్యవసా య ,ఉపాధి కూలీలు కార్మిక సంఘాల ఆద్వర్యంలో జరుగుతున్న మే 20 సార్వత్రిక సమ్మెలో సిఐటియు కార్మికులు, వ్యవసాయ కూలీలు, ఉపాధి కూలీలు, జిపి కార్మికులు , కార్మికులందరూ సమ్మె లో పాల్గొని విజయవంతం చేయాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో జిపి జిల్లా కార్యదర్శి అబ్బా దాసి అశోక్ దూడయ్య , రాజు , రవి తిరుపతి, సాయి చందు ,ఎండి పాషా ,రాజు తదితరులు పాల్గొన్నారు

# రామంతపూర్ నెహ్రూనగర్ అధ్యక్షులుగా ముత్తినేని జగదీష్

**- శుభాకాంక్షలు తెలియజేసిన రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు వంగల సంతోష్ గుప్తా,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్మే 12 ( నిజం చెపుతాం ) రామంతపూర్ లోని నెహ్రూ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా బిజెపి సీనియర్ నేత, ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడు ముత్తినేని జగదీష్ ఆదివారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షునిగా ఎంపికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన అలాగే సంక్షేమ సంఘం ట్రెజరర్ గా జాజుల సురేష్ కు రామంతాపూర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు వంగల సంతోష్ గుప్తా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాళ్ల బాలకృష్ణ గౌడ్, రేవు నరసింహ కురుమ, ఊర నాగేష్ గుప్తా, వెంపటి శీను, పూనం బై, ఎక్క దేవి వెంకటేష్, బొడ్డుపల్లి ముత్యం, మాసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, దర్శనల సుధాకర్, మహేశ్వర్ రెడ్డి, అంజయ్య పటేల్, తమ్మలి రవి, వెంపటి రామ్ రాజ్, ఉపేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య విద్య సంస్థ పేరుతో మోసం తక్షణ చర్యలకు డిమాండ్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 12 (నిజం చెపుతాం):–తెలంగాణ విద్యార్థి పరిషద్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో కలెక్టర్ కి శ్రీ చైతన్య విద్యా సంస్థ పేరుతో గుర్తు తెలియని వ్యక్తులు అడ్మిషన్స్ చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా టీజివిపి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతు జిల్లా శివారులోని కంఠేశ్వర బైపాస్ నేషనల్ మార్ట్ వెనక కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు పూర్తిగా నిర్మాణం కానీ భావనన్నీ ప్రాస్పెక్టస్ లో పెట్టి అడ్మిషన్స్ చేస్తున్నారు.

# కోచింగ్ సెంటర్ లపై చర్యలు తీసుకువాలని కలెక్టర్ కు వినతి



నిజామాబాధ్ జిల్లా ప్రతినిధి, మే 12 (నిజం చెపుతాం): –నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ అనుమతులు లేని కోచింగ్ సెంటర్ లను మూసివేయాలని విద్యార్థి సంఘాల ఐక్య కా ర్యా చ ర ణ క మి టీ నిజామాబాద్ జిల్లా కేంద్రాల్లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి పోషమైన మహేష్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో లక్షల్లో, వేలల్లో ఫీజులు వసూలు చేస్తూ కనీస అర్హతలు లేకుండా, ఎలాంటి రక్షణ లేకుండా, కోచింగ్ సెంటర్స్ యదేచ్ఛగా నడిపిస్తున్నాయని, అనుమతులు లేని కోచింగ్ సెంటర్లను మూసివేసే రకంగా చర్యలు తీసుకోవాలన్నారు.

# రెడ్ క్రాస్ సేవలు ప్రశంసనీయం: కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 12 (నిజం చెపుతాం):–రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా సేవలందిస్తున్న తోట రాజశేఖర్కు జాతీయస్థాయిలో అవార్డు రావడం అభినందనీయమని కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు అన్నారు. రెడ్ క్రాస్ జిల్లా శాఖ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను ప్రశంసించారు. జాతీయ స్థాయిలో అవార్డు అందుకున్న తోట రాజశేఖర్ను ప్రత్యేకంగా అభినందించారు. అనేక సంవత్సరాలుగా సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తుండటం గొప్ప విషయమన్నారు.

# ప్రజావాణికి 121 ఫిర్యాదులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 12 (నిజం చెపుతాం):ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 121 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జడ్పీ సీఈఓ సాయాగౌడ్ పాల్గొన్నారు.

# 10 లక్షల విలువ చేసే గంజాయిని పట్టుకున్న ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 12 (నిజం చెపుతాం)ఉప్పల్ మల్లాపూర్ ఎక్స్ప్రెస్ ప్రాంతంలోని గోదాంలో 10 లక్షల విలువైన 106 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని ఇద్దరిని అదుపులోకి తీసుకుంది పరారీలో ఉన్న అసలు నిందితుడి కోసం గాలిస్తున్నారు వివరాల్లోకి వెళితే సోమవారం జిల్లా టాస్క్ ఫోర్స్ ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి మల్లాపూర్ ప్రాంతంలోని హెచ్ సి ఎల్ గోదాం వద్ద అనుమాన స్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా గంజాయి అక్రమ రవాణా గుట్టు రట్టయింది, ఒడిస్సా రాష్ట్రం నుంచి కారులో గంజాయి తరలించారని విచారణలో వెల్లడైంది పట్టుబడిన వారి సమక్షంలోనే గోదాములో తనిఖీ చేసిన అధికారులు రెండు కిలోల చొప్పున 56 ప్యాకెట్లు ఒక కిలో చొప్పున ఆరు ప్యాకెట్లు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు దీని విలువ సుమారు పది లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు రంగారెడ్డి డిప్యూటీ కమిషనర్ పి దశరథ్ నేతృత్వం వహించారు మల్కాజ్గిరి ఎక్సైజ్ సూపర్డెంట్ నవీన్ కుమార్ రెడ్డి ఉప్పల్ ఎస్హెచ్ఓ డి ఓంకార్ డిటిఎఫ్ సిఐ భరత్ భూషణ్ ఎస్ఐలు నరేష్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డిలు ఆకస్మిక తనిఖీల్లో పాల్గొన్నారు ఒరిస్సా కు చెందిన రాంబాబు కర్నూల్ అలియాస్ రాము పరారీలో ఉండగా ఘట్కేసర్ కు చెందిన కట్ల వివేక్ రెడ్డి 35 మేడిపల్లి ప్రాంతానికి చెందిన దగ్గుబల్లి మధు కిరణ్ 34 లను అదుపులోకి తీసుకున్నారు వీరిద్దరి కేవలం రూపాయలు 50 వేల కమిషన్ కోసం మధ్యలో వచ్చి ఎక్సైజ్ అధికారులకు చిక్కడం గమనహరం మాదకద్రవ్యాల ముఠాలను సములంగా నిర్మూలించేందుకు ఎక్సైజ్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని అధికారులు తెలిపారు అక్రమ రవాణా పై నిరంతరం దాడులు కొనసాగుతాయని స్పష్టం చేశారు,

# చందుర్తిలో ఘనంగా గౌతమ బుద్ధుని జయంతి

చందుర్తి మే 12(నిజం న్యూస్):బుద్ధ పూర్ణిమ పురస్కరించుకొని చందుర్తి మండల కేంద్రంలోని గౌతమ బుద్ధుని విగ్రహం వద్ద చందుర్తి "జనతా గ్యారేజ్" ఆధ్వర్యంలో సోమవారం గౌతమ బుద్ధుని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు...ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, మాజీ సర్పంచ్ గొట్టే ప్రభాకర్ ,మాజీ ఎంపీటీసీ పులి రేణుక సత్యం గౌడ్, విగ్రహ దాత మోతే బాబు (ఎన్నారై) అతిథులుగా హాజరయ్యారు... గౌతమ బుద్ధుని విగ్రహానికి గ్రామపుర ప్రముఖులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రపంచ మానవాళికి చక్కటి జీవన విధానాన్ని అందించిన గౌతమ బుద్ధుడు గొప్ప దర్శనీయకుడని కొనియాడారు.. గౌతమ బుద్ధుని బోధనలు ప్రపంచం మొత్తానికి ఆదర్శనీయమని అన్నారు.. అనంతరం విగ్రహ దాత మోతే బాబు ను శాలువాతో సన్మానించారు.. ఈ కార్యక్రమంలో .. జనతా గ్యారేజ్ యజమాని మహమ్మద్ అజ్జు, కత్తి తిరుపతి గౌడ్, గుగ్గిళ్ళ గంగాధర్ గౌడ్, పిట్టల బాబు,ఓరగంటి విజయ్, మహమ్మద్ జాకీర్, దీవకొండ ప్రవీణ్ రావు, అమృత తుల్య మధు, నక్క యాకూబ్, మేడిశెట్టి మధు పాల్గొన్నారు.

# నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు...

## ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి



**- ప్రజావాణి ఫిర్యాదులు- 53.**
**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) జి.సంపత్ రావు.**

ఏటూరునాగారం(ములుగు) మే12 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. సంపత్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ సంపత్ రావు స్వీకరించారుఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారుఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 53 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 16, గృహ నిర్మాణ శాఖకు 08, పెన్షన్ 02, ఇతర శాఖలకు సంబంధించినవి 27 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీచేసిపరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు,రెవెన్యూసిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.







**- ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన మంత్రి సీతక్క.**

ఏటూరునాగారం(ములుగు) మే12(నిజం చెపుతాం) ములుగు జిల్లా స్టాపర్: రాష్ట్రంలోని ప్రజా పాలన ప్రభుత్వం ప్రతి పనిని చిత్తశుద్ధితో పూర్తి చేయడమే కాకుండా ఇచ్చిన మాట కట్టుబడి ప్రతి పనిని పూర్తి చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు.తాను ములుగు నియోజకవర్గంలోని ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ దశలవారీగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నానని స్పష్టం చేశారు. సోమవారం మంగపేట మండలంశనగకుంటగ్రామంలో అగ్నిమాపక బాధితులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీతక్క మాట్లాడుతూ గత సంవత్సరం జరిగిన అగ్ని ప్రమాదంలో శనిగ కుంటలోని కొన్ని కుటుంబాల వారు సర్వస్వం కోల్పోగా ఆ క్షణమే కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బాధితకుటుంబాలకు వంట సామాన్లతో పాటు బట్టలను అందజేయడం జరిగిందని, 300 స్వచ్ఛంద సంస్థలతో బాధిత కుటుంబాలకు సహాయం అందించడం జరిగిందని వివరించారు. అగ్నిమాపక బాధితులు ధైర్యం కోల్పోకుండా ఆత్మవిశ్వాసం కల్పించడానికి ప్రత్యేక సహాయ కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ఐటిడిఏ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో ముఖ్యంగా మంచినీటి ఎద్దడిని నివారించడానికి సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో నేడు ప్రతి ఇంటి ఇంటికి నల్లాల ద్వారా మంచినీటిని అందించడం జరుగుతుందని, గతంలో తాను ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి భూమి పూజ చేయడం సంతోషం కలిగిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుత వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడ మంచి నీటిఎద్దడిఏర్పడకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని చర్యలు తీసుకుంటున్నామని, పరిపాలన కేంద్రంగా ఉంటున్న ఐటీడీఏలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక నిధులు కేటాయించడమే కాకుండా అదనంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానీ పేదలు ఎవరు ఆందోళన చెందవద్దని రెండవ దఫా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్న లబ్ధిదారులకు త్వరగాతిన బిల్లులు చెల్లించడానికి కలెక్టర్ చర్యలుతీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ శనిగకుంట గ్రామంలో నీటి సమస్య ఉన్న కారణంగా గ్రామస్తులు నీటిని నిలువ చేసుకొని సేవించడం వలన అనేక వ్యాధుల బారిన పడ్డారని, మంత్రి ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో మంచినీటి సమస్యను తీర్చామని అన్నారు. ప్రభుత్వం, మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ప్రతి పనిని చిత్తశుద్ధితో పూర్తి చేయడానికి చోరువ చూపుతున్నామని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరువిషయంలో మధ్యవర్తులకు ఏమాత్రం అవకాశం కల్పించడం లేదని స్పష్టం చేశారు. వరద ముప్పు, అగ్ని ప్రమాద బాధితులకు అన్ని విధాలుగా సాయంచేస్తున్నామని తెలిపారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి, తాసిల్దార్ రవీందర్, ఎంపీడీవో, ఆయా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మాతృదినోత్సవాన్ని తల్లితో కలిసి పంచుకున్న శ్రీనివాస్ ముదిరాజ్



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మే 12(నిజం న్యూస్ )అంతర్జాతీయ మాతృదినోత్సవాన్ని ప్రపంచంతో పాటు మన దేశ వ్యాప్తంగా ఘనంగా జరుపుకునే మాతృదినోత్సవం(మధర్స్ డే) ను ఆదివారం బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తన తల్లి డ్యాగల రమణమ్మ గారిని నర్సంపేట పట్టణంలోని తన నివాసంలో తల్లి సమానులైన వారిని మా ఇంటికి ఆహ్వానించి వారి సమక్షంలో అమ్మ కు శాలువా కప్పి సన్మానించుకుని మాతృ దినోత్సవాన్ని సంతోషంగా నిర్వహించు కోవడం జరిగిందని శ్రీనివాస్ అన్నారు. అనంతరం మాతృ సమానులైన మాజీ వార్డు మెంబరు దూదిమట్ల కొమురమ్మ, వీరలక్ష్మి, ఎంగళ సరోజన, తాళ్ళపెల్లి రాజమ్మ లను కూడా శాలువా కప్పి సత్కరించుకోవడం జరిగిందని శ్రీనివాస్ అన్నారు. ఈ అంతర్జాతీయ మాతృదినోత్వాన్ని (మధర్స్ డే) ను మా తల్లి గారితో పంచుకొని దంపతులము ఆశీస్సులు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

# గిరిజన దర్బార్ లో సమర్పించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలి

**- ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ.**

ఏటూరునాగారం(ములుగు) మే12 (నిజం చెపుతాం) ములుగు జిల్లా స్థాపర్:ఏటూర్ నాగారం ఐటీడీఏ సమావేశమందిరంలోనిర్వహించిన గిరిజన దర్బార్ లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకుప్రాజెక్ట్ అధికారి చిత్ర మిశ్ర ఐ.ఏ.ఎస్. ఐటిడిఏ ఏటూరునాగారంఆదేశించినారు. ఈ గిరిజన దర్బార్ లో వివిధ మండలాల నుండి వచ్చినగిరిజనులు13దరఖాస్తులు.చిత్ర మిశ్ర ఐ.ఏ.ఎస్, ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం కి స్వయంగా గిరిజనులు సమర్పించడం జరిగింది.1.ఆకులవారి ఘనపురం గ్రామమ ఏటూర్ నాగారం మండల్ ములుగు జిల్లా నుండిఐ.టి.డి.ఏ ద్వారా ఏదైనా ఉపాధి కల్పించుట గూర్చి విన్నపము2.ఆకులవారి ఘనపురం గ్రామం ఏటూర్ నాగారం మండలం ములుగు జిల్లా నుండి బ్యాంకు నుండి సబ్సిడి లోను ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు.3.అల్లం వారి ఘనపురం గ్రామం ఏటూరునాగారం మండల్ ములుగు జిల్లా నుండి సబ్సీడిఇప్పించుట గూర్చి రకాస్తు చేసినార4.గిరిజన సంగ నాయకులు మన సెంట్రల్ యునివర్సిటి లో స్కూల్ ఆఫ్ హెల్త్ సెన్సెస్ (మదికల్ ఫైనాన్స్) ను ప్రరంబించుటగూర్చి దరకాస్తు చేసినారు. 5.మేడారం గ్రమం తాడ్వాయి మండల్ ములుగు జిల్లా నుండి 2022 సంవత్సరం లో గుడి పెయింటింగ్ జిఎస్టీబిల్స్ ఇప్పించుట గూర్చిదరకాస్తు చేసినారు.6.తొండ్యాల లక్ష్మి గ్రామం మంగపేట మండల్ ములుగు జిల్లా నుండి ఎమ్ ఎస్ ఎమ్ పెయింటింగ్ యూనిట్ మంజూరి చేయుట





గూర్చిదరకాస్తుచేసినారు.7.కన్నాయి గూడెం మండల్ ములుగు జిల్లా నుండి కన్నాయి గూడెం మండల కేంద్రం లో ఎమ్ ఆర్ ఓ ఆఫీస్ పక్కన అక్రమంగా నిర్మిస్తున్న రెండు బౌహులఅంతస్తు బిల్లింగ్ లను కుల్చుట గూర్చి దరకాస్తు చేసినారు.8. మహబూబాబాద్,వరంగల్ జిల్లా నుండి ఏజెన్సి సర్టిఫికేట్ లపై డి ఎల్ ఎస్ సినిర్వహించి జేన్యునిటి ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు.9.మంచిర్యాల జిల్లా నుండినాబదిలీపైఅవకతవకలు జరిగాయి. అవకతవకలు చేసినటువంటి (డి.డి)ఏటూర్ నాగారంపైచెర్యలుతీసుకోగలరని దరకాస్తు చేసినారు.10. జిల్లాఅద్యక్షులుమరియుప్రదాన కార్యదర్శి తెలంగాణ ఆదివాసిగిరిజనసంఘం(అనుబందం) ములుగు జిల్లా కమిటీ,పొడుభూముల పట్టాలు ఉన్న వ్యవసాయ భూములలోబోర్లువేసుకోవడానికిఅనుమతి ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు.11. టేకుల గూడెం గ్రామవాజేడు మండల్ ములుగు జిల్లా నుండి ఏదైనా ఉద్యోగంఇప్పించుట గూర్చి దరకాస్తుచేసినారు.12.జనగాం జిల్లా నుండి 2017-2018 సంవత్సరం లో సీఆర్టీ జీతాలు ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు13. ఎల్బీ.నగర్ గ్రామం గోవిందరావ్ పేట మండల్ ములుగు జిల్లా నుండి ట్రైబల్ రిలీఫ్ ఫండ్ ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు.ఈ కార్యక్రమం లో వై.పోచం డిప్యూటి డైరెక్టర్ ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం వి. శ్రీనివాస్ ఆఫీస్ మేనేజర్ ఐ. టి. డి. ఏ ఏటూరునాగారం ఆర్. మహేందర్డిప్యూటీడి.ఎం.హెచ్. ఓ ఐ. టి.ఏఏటూరునాగారం ఎస్. జెగన్ మోహన్ రెడ్డి ప్రిన్సిపాల్ ఆర్ ఐ టి ఐ ఏటూరునాగారం. శిరీష్ ఈఈ టీడబ్లు ఐ. టి. డి. ఏ ఏటూరునాగార ఈ.ప్రభాకర్ ఎన్.పీ.డీ.సీ.ల్ ఏఈ ఐ. టి. డి.ఏఏటూరునాగారం .మరియు సంబందిత అధికారులు గ్రీవెన్స్ సెల్ లో పాల్గొన్నారు.

# రానున్న రోజులలో అనుకున్న స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేస్తాం

**- మంత్రి సీతక్క.**

ఏటూరునాగారం(ములుగు) మే12 (నిజం చెపుతాం) ములుగు జిల్లా స్టాపర్:మంగపేట మండలంలోని మల్లూరు గుట్టలో కొలువుదీరిన )శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వద్ద రానున్న రోజులలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అనుకున్న స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) అన్నార.సోమవారం మంత్రి సీతక్క,కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధికార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.అనంతరం సీతక్క మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడంతో పాటు పలు రకాల





వసతులను కల్పించడం జరిగిందని తెలిపారు. నిత్యం భక్తులు స్వామివారి దర్శనం కోసం వస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని భక్తులకు కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర దివాకర టిఎస్, జిల్లా అదనపు కలెక్టర్ ( రెవెన్యూ ) మహేందర్ జి, మంగపేట మండలం ఎమ్మార్వో, సంబంధిత అధికారులు, ఆలయ పూజారులు ఉన్నారు.

## ప్రధాని మోదీ ప్రసంగంపై ఎవరేమన్నారంటే...

ఉగ్రవాదం విషయంలో భారతదేశం అనుసరిస్తున్న కఠిన వైఖరిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ప్రసంగం ద్వారా ప్రపంచానికి మరోసారి స్పష్టం చేశారని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సోమవారం రాత్రి ప్రధాని మోదీ జాతినుద్దేశించి మాట్లాడుతూ, భారత సైన్యం ఉగ్రవాదులను వారి స్థావరాల్లోనే అంతమొందించిన తీరును, ముఖ్యంగా 'ఆపరేషన్ సిందూర్'ను ప్రస్తావించిన నేపథ్యంలో రాజ్‌నాథ్ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రధాని మోదీ చేసిన ప్రసంగం దేశ ప్రజల్లో స్ఫూర్తిని నింపడమే కాకుండా, భారతదేశ సైనిక, దౌత్య, నైతిక శక్తిసామర్థ్యాలను కూడా ప్రతిబింబిస్తోందని రాజ్‌నాథ్ సింగ్ తన ట్విట్టర్ ఖాతా ద్వారా తెలిపారు. భారత సాయుధ దళాల శౌర్య పరాక్రమాలను చూసి దేశం మొత్తం గర్విస్తోందని, ప్రధాని మోదీ అందిస్తున్న బలమైన నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన పేర్కొన్నారు.కేంద్ర హోం మంత్రి అమిత్ షా కూడా ప్రధాని మోదీ ప్రసంగంపై స్పందించారు. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా దేశ శత్రువులకు వారి హద్దులేమిటో ప్రధాని స్పష్టంగా తెలియజేశారని అన్నారు. ఈ ఆపరేషన్ ద్వారా మన సాయుధ బలగాలు పాకిస్థాన్ పెరట్లో ఉన్న ఉగ్రవాద స్థావరాలను విజయవంతంగా ధ్వంసం చేశాయని అమిత్ షా వివరించారుమరోవైపు, రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబల్ మాట్లాడుతూ, ఉగ్రవాదంపై పోరాటంలో ప్రతిపక్షాలు ప్రధాని మోదీకి మద్దతుగా నిలుస్తాయని స్పష్టం చేశారు. అయితే, పాకిస్థాన్‌ను ఉగ్రవాద దేశంగా ప్రకటించే ధైర్యాన్ని ప్రధాని చూపించాలని ఆయన సూచించారు. భారత్-పాకిస్థాన్ వివాదంలో అమెరికా జోక్యం గురించి ప్రధాని తన

# నేడు గంధంపల్లిలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహావిష్కరణ

**- రావూరి రామచంద్రయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఇల్లందు ఏ బ్లాక్ కాంగ్రెస్ ఉ పాధ్యక్షులు.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 12,( నిజం చెప్తా%శీ% న్యూస్)రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా జరిగే ఈ విగ్రహావిష్కరణకు రెవెన్యూ మంత్రి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు కోరిక డోర్నకల్ శాసనసభ్యు లు రామచంద్రనాయక్, మహబూబాబాద్ శాసనసభ్యు లు, మురళి నాయక్, హాజరుకానున్నారు.మంగళ వారం బయ్యారం మండలంలో జరగబోయే పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రెవిన్యూ శాఖ మంత్రి పర్యటనను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సోదరీమణులు, యువత పాల్గొని విజయవంతం చేయగలరని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఇల్లందు ఏ బ్లాక్ ఉ పాధ్యక్షులు, రావూరి వీరయ్య పిలుపునిచ్చారు.ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆధ్వర్యంలో రేపు ఉ దయం 10.00 గంటలకు బయ్యారం మండలంలోని ఉప్పలపాడు గ్రామపంచాయితీ లోని, లక్ష్మి నర్సింహపురం, రామచంద్రాపురం, విద్యుత్ సబ్ స్టేషన్ల శంకుస్థాపన, గొల్ల గూడెం బ్రిడ్జ శంకు స్థాపన, గంధంపల్లి లో మాజీ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహ ఆవిష్కరణ కు మన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , మల్లు భట్టి విక్రమార్క ,



రెవెన్యూ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు , పోరిక బలరాం నాయక్ , ప్రభుత్వ విఫ్ డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్ , మహబూబాబాద్ శాసనసభ్యులు మురళి నాయక్ గార్లు బయ్యారం మండల పర్యటనకు విచ్చేయనున్నారు. కావున బయ్యారం మండల ప్రజలు, కాంగ్రెస్పార్టీనాయకులు,తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ అనుబంధ సంఘమ్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని రావూరి రామచంద్రయ్య విజ్ఞప్తి చేశారు.

# రైతు చట్టాల పై అవగాహన సదస్సు






### -లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అసిస్టెంట్ ఎం.రఘు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 12 (నిజం చెపుతాం)జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి వి.రజని ఆదేశానుసారం... గోపాల్ పేట మండల కేంద్రం లోని న్యాయ విజ్ఞాన సదస్సు కి ముఖ్య అతిథిగా హాజరైన అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ - ఏం. రఘు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని రాష్ట్రంలో ప్రవేశపెట్టబోతుంది, అందులో భాగంగా వనపర్తి జిల్లా గోపాల్ పేట మండల కేంద్రాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎన్నుకొని భూభారతి చట్టాన్ని ప్రారంభించారు, ఈ చట్టం ప్రకారం భూ రికార్డుల పరిశీలన కొనసాగిస్తున్నారు అదే విధంగా భూభారతి చట్టం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని ధరణిలో ఉన్న లోపాలను సరిచేస్తూ రికార్డులో తప్పులను సవరణ చేస్తూ వారసత్వంగా వచ్చిన భూములకు విచారణ చేసే ముందు నిర్ణీత కాలంలో 30 రోజులలో విచారణ పూర్తి చేసి పాసు పుస్తకం జారీ చేస్తారు. నిర్ణీత గడువు లోపల విచారణ పూర్తి చేయకపోతే ఆటో మెటిక్ గా మ్యుటేషన్ పూర్తి అవుతుంది, కొత్త భూభారతి పాస్ పుస్తకంలో భూమిపటం ముద్రించి రైతులకు అందజేస్తారు. అలాగే భూధార్ కార్డుతో పాటు ప్రత్యేక గుర్తింపు నెంబర్ ఇస్తారు చేస్తారు. వీటిపై ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే రెండంచెల ఆపిల్ వ్యవస్థను ఈ చట్ట ప్రకారం ఆర్డిఓ కి మరియు జిల్లా కలెక్టర్ కి అధికారం ఇచ్చారు. ఈ చట్ట ప్రకారం వ్యవసాయ భూములతో పాటు ఇంటి స్థలాలకు హక్కుల రికార్డు ను సరిచేసి ఇస్తారు. ఈ చట్టంలో సాదా బై నామలకు పరిష్కార మార్గాలు చూపిస్తుంది. అలాగే సెక్షన్ 15(8) రూల్ 16- ప్రకారం రైతులు ఉచిత న్యాయ సాయం కోసం 15100 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ఉచిత న్యాయం పొందవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా గోపాల్ పేట రెవిన్యూ తహసీల్దార్ పాండు నాయక్ ఎం.ఆర్.ఐ యాదయ్య, శేషయ్య, శ్రీదేవి, రెవెన్యూ సిబ్బంది మరియు మండల ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజావాణి ద్వారా భాదితులకు బరోసా

### -జిల్లా ఎస్పీ రావుల గిరిధర్




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 12 (నిజం చెపుతాం)ప్రతి సోమవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో నేడు వివిధ ప్రాంతాల నుండి 07 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ కి ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు.దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.నేడు ప్రజావాణిలో మొత్తం 07 ఫిర్యాదుల్లో2,భూతగాదాల ఫిర్యాదులు,2,కుటుంబ తగదాల ఫిర్యాదులు 3,పరస్పర గొడవల కు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

# ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి..

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 12 (నిజం చెపుతాం) సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనప కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య తో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.ముఖ్యమంత్రి ప్రజావాణి,మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.నేడు ప్రజావాణికి మొత్తం 66 ఫిర్యాదులు వచ్చాయి.ప్రజావాణి కార్యక్రమంలో పి డి ఆర్ డి ఏ ఉమాదేవి,అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పునరావాస కేంద్రంను సందర్శించిన ఎం.రఘు

### - లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ అసిస్టెంట్ ఎం.రఘు



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 12 (నిజం చెపుతాం)జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యం లో పునరావాస కేంద్రంను సందర్శించిన లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ అసిస్టెంట్ యం.రఘుజిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి వి.రజని ఆదేశానుసారం వనపర్తి జిల్లా గోపాల్ పేట మండల కేంద్రంలో గల పునరావాస కేంద్రం ను సందర్శించి అక్కడి సదుపాయాల ను పరిశీలించి,మెరుగైన సౌకర్యాల పట్ల ఏవైనా సమస్యలు ఉన్నచో తమ దృష్టి కి తీసుకురావాలని తెలియజేయడం జరిగింది.అదే విధంగా ఉచిత న్యాయ సలహాల కు గాను టోల్ ఫ్రీ నెంబర్: 15100 కు సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా పునరావాస కేంద్ర ఇంచార్జి రాధిక,మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ప్రత్తిపాటి పుల్లారావు ని మర్యాద పూర్వకంగా కలిసిన నూతనంగా నియమితులైన సూపర్డెంట్ డాక్టర్ :శ్రీనివాసరావు



చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మే: 12 చిలకలూరిపేట 100 పడకల ఆసుపత్రికి నూతనంగా సూపర్డెంట్ గా నియమితులు అయిన డాక్టర్ శ్రీనివాసరావు ఈరోజు మాజీమంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సమావేశంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ఆసుపత్రికి తరచుగా ఆసుపత్రి యొక్క స్థితి గతులు తెలుసుకొని డాక్టర్స్ కి , స్టాఫ్ కి ఉన్న సిబ్బంది కి వచ్చే పేషెంట్లు, ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూ అవసరం అయిన వైద్య సేవలు అందించాలని తెలిపారు. అలానే ఆసుపత్రికి అవసరం అయిన స్టాఫ్ మరియు వైద్య పరికరాలు గురించి పై అధికారులతో మాట్లాడి అతి త్వరలోనే అందజేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లాను నషాముక్తి జిల్లాగా మార్చేందుకు కృషి





### - అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 12 (నిజం చెపుతాం)సోమవారం ప్రజావాణి హాల్లో జరిగిన జిల్లా స్థాయి నార్కోటిక్, నషాముక్త్ భారత్ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు.మత్తు పదార్థాల సేవించడం వల్ల జరిగే అనర్థాల పై యువతకు అవగాహన కల్పించాలని, విద్యా శాఖ అధికారులతో పాటు తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు గట్టి నిఘా పెట్టీ గంజాయి రవాణా, సేవించే వారిని అరికట్టాలని సూచించారు. ఒకప్పుడు పట్టణ ప్రాంతానికి పరితమైన గంజాయి వాడకం గ్రామీణ ప్రాంతానికి పాకుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య మాట్లాడుతూ తమ పిల్లలు మత్తుపానియాల బారిన పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలపై ఒక నిఘావేసి ఉంచాలని కోరారు. విద్యాలయాలు, ఆసుపత్రులకు 100 మీటర్ల పరిధిలో పాన్, గుట్కా సిగరెట్ వంటి పదార్థాలు అమ్మకుండా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.స్పెషల్ క్యాంపెయిన్ లు నిర్వహించి యువతకు అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా పాఠశాలలు, కళాశాలల ఆవరణలో మత్తు పదార్థాలు సేవించడం వల్ల జరిగే అనర్థాల పై ఫ్లెక్సీ లు కట్టి అవగాహన కల్పించాల్సిందిగా జిల్లా సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు.డి.సి.ఆర్.బి. డి.ఎస్పీ ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ జిల్లాలో 2017 నుంచి గంజాయి కేసులు నమోదు అవుతున్నాయని, ఇటీవల వీపనగండ్ల మండలంలో ఒక పశువుల కాపరి గడ్డి వాములో గంజాయి దాపెట్టి ఉంచిన ఉదంతం వచ్చిందన్నారు.గంజాయి సేవించే వారు,రవాణా చేసే వారి పై పోలీస్ శాఖ గట్టి నుఘావేసి ఉంచిందని దొరికిన వెంటనే కేసులు బుక్ చేసి జైలుకు పంపిస్తున్నట్లు తెలియజేశారు.జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, పి.డి. డీఆర్డిఓ ఉమాదేవి, ఆబ్కారీ శాఖ, విద్యా శాఖ అధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలను ప్రతి ఒక్కరూ నిర్మూలించాలి

### - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే12 (నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర మాదకద్రవ్యాల నిర్మూలన సంస్థ డైరెక్టర్ సందీప్ శాండిల్య మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించిన డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, డిప్యూటీ లీగలేడ్ కౌన్సిల్ / న్యాయవాది జి. ఉత్తరయ్య ను అభినందించి ప్రశంసా పత్రాన్ని సోమవారం వనపర్తి ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రావుల గిరిధర్ రావు అందజేసి అభినందించారు. మాదక ద్రవ్యాల నిర్మలపై ప్రజా చైతన్య కార్యక్రమాలను చేపట్టి అవగాహన కల్పించిన జి.ఉత్తరయ్యను జిల్లా ఎస్పీ అభినందించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ మమేకం కావాలని పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల నిర్మూలనలో యువత విద్యార్థులు సన్మార్గంలో పయనించే అవకాశం ఉందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ, ఎస్పైలు పోలీస్ సిబ్బంది ప్యారా లీగల్ వాలంటీర్ బంకల రవి తదితరులు పాల్గొన్నారు

# పాదదర్శకంగా కానిస్టేబుళ్ల బదిలీ....





### - పనిచేసే చోట ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలి
### - ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సాధారణమే
### - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే12 (నిజం చెపుతాం)29 మంది కానిస్టేబుళ్లలకు కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీ ఉత్తర్వులు జారీచేసిన ఎస్పీ.సాధారణ బదిలీలలో భాగంగా వనపర్తి జిల్లాలో వివిధ పోలీస్టేషన్ల నందు పనిచేస్తూ 5 సంవత్సరాల సర్వీసును పూర్తి చేసుకున్న 29 మందికానిస్టేబుళ్లకు సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీ ఉత్తర్వులు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మీరు కోరుకున్న చోటుకు పోస్టింగ్ ఇచ్చాం అధికారుల అంచనాలకు అనుగుణంగా పనిచేయాలని అనుభవాన్ని ఉపయోగించి పోలీసు సేవలు ప్రజలకు అందించాలని దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో వివిధ పోలీస్టేషన్ల నందు పని చేస్తూ సుదీర్ఘకాలం ప్రజలకు సేవలు అందించిన అనుభవం ఉన్నదని, కష్టమైన పరిస్థితుల్లో కూడా ఉద్యోగం నిర్వహించి కానిస్టేబుళ్ళు మీ యొక్క పూర్తిస్థాయి అనుభవాన్ని ఉపయోగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, పోలీస్ స్టేషన్లో స్టేషన్ హౌజ్ అధికారి కి, జూనియర్స్ కు,తోటి సిబ్బందికి పనిలో సలహాలు ఇస్తూ ఆదర్శంగా ఉండాలని తెలిపారు. స్టేషన్ పరిధిలో జరిగే అసాంఘిక ,సంఘ వ్యతిరేక కార్యకలాపాలు గుర్తించి నిరోధించడంలో కృషి చేయడంలో ముందుండాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సాదారణం అని అన్నారు. మంచి ఆహార అలవాట్లు కలిగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి, సమయం దొరికినప్పుడు వ్యాయామం చేయడం, యోగ చేయడం లాంటి అలవాట్లను అలవర్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్, సూపరింటెంట్, ఇంతియాజ్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# ఇసుక అక్రమ రవాణా ను నిలుపుదల చేయాలని ప్రజావాణిలో జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు...





పెద్దమందడి మండల రిపోర్టర్ మే 12 ( నిజం చెపుతాం) ఆర్టిఐ యాక్టివిటీస్ ఫోరం జిల్లా అధ్యక్షులు మంగరాయి వెంకటేష్ మహబూబ్నగర్ జిల్లా అడ్డాకుల మండలం కన్మనూరు శివారు పెద్దవాగు నుండి నేషనల్ హైవే పేరిట అనుమతులు తీసుకొని రోజుకు వందల టిప్పర్ల ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. పేరూర్ దగ్గర రాజీవ్ కెనాల్ బ్రిడ్జి దగ్గర ఇసుక త్రవ్వకాలు చేపట్టడంతో బ్రిడ్జి కూలిపోయే పరిస్థితిలో ఉంది .రేకులంపల్లి గ్రామ ప్రజలు ఇసుక తవ్వితే భూగర్భ జలాలు అడుగంటుతాయని ఇసుక రవాణాను అడ్డుకునే ప్రయత్నం చేయాగా ఇసుక కాంట్రాక్టర్ బెదిరింపులకు పాల్పడుతున్నారు ,ప్రధాన పత్రికలలో వార్త వచ్చిన ఇంతవరకు ఎలాంటి స్పందన లేదు . పెద్ద వాగు పక్క నున్న రైతులు గోస పట్టించుకునే నాధుడే లేరని తీవ్ర ఆందోళన చెందుతున్నారు ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి రైతులకు న్యాయం చేస్తూ పేరూరు కెనాల్ కాలువ నీళు వెళ్లే బ్రిడ్జి ప్రమాద స్థితిలో ఉంది కాబట్టి కాపాడాలని కోరుతూ ఆర్టిఐ యాక్టివిటీసు ఫోరం జిల్లా అధ్యక్షులు మంగరాయి వెంకటేష్ ఇసుక రవాణాను నిలిపివేయలని ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది

# శాస్త్రవేత్తల తో పరిశోధనల తోటలను పరిశీలన



**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 12, (నిజం చెపుతాం న్యూస్).సోమవారం మహబూబాబాద్ జిల్లా మల్యాల గ్రామంలో శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం పరిశోధనల నిమిత్తం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీర బ్రహ్మచారి, హార్టికల్చర్ విశ్వవద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఎ. భగవాన్, డీన్ డాక్టర్ చీనానాయక్, సంబంధిత శాస్త్రవేత్తలతో పరిశోధనల తోటలను పరిశీలించారు, ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డాక్టర్ ఎ. భగవాన్ మాట్లాడుతూ శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం పరిశోధనలకు అనువైన ప్రదేశం మల్యాల గ్రామం అని, ఇక్కడ అధికంగా మామిడి, జామ, సపోటా, వాక్కాయ , పనస, తదితర ఉద్యాన పంటల పై పరిశోధనలు జరుగుతున్నాయని తెలిపినారు. అలాగే ఉద్యాన పరిశోధన స్థానం, మల్యాల ద్వారా వరంగల్ చపాటా మిరపకాయకు భౌగోళిక సూచిక (జి 1) ట్యాగ్ వచ్చింది. ఇది తెలంగాణలో 18వ ఉత్పత్తిగా జి 1 గుర్తింపు పొందినది. స్థానికంగా దీనిని 'టొమాటో మిరపకాయ' అని కూడా అంటారు. ఈ సందర్భంగా కలెక్టర్ హార్టికల్చర్ యునివర్సిటీ పరిశోధనలకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు,ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన , పట్టు పరిశ్రమ అధికారి శ్రీ జినుగు మరియన్న, శాస్త్రవేత్తలు డాక్టర్ నాగరాజు, ప్రశాంత్, వేంకట లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ ఉద్యాన పంటల పరిశీలన...



**- డాక్టర్, ఏ, భగవాన్, కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయ రిజిస్టార్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 12,( నిజం చెప్తా%శీ% న్యూస్). ఆయిల్ పామ్ ఉద్యాన పంటలను పరిశీలించిన శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఎ. భగవాన్.సోమవారం ఆయిల్ పామ్ , ఉద్యాన పంటలను శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఎ. భగవాన్ జిల్లా ఉద్యాన , పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్నతో కలిసి బేతొలు, మాధాపురం, రాయినిపట్నం, తదితర గ్రామాలలో సాగులో ఉన్న ఆయిల్ పామ్ ఉద్యాన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ రైతులకు మేలైన యాజమాన్య పద్ధతులను, పంట మార్పిడి చేసి మార్కెట్ డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ, మునగ, వెదురు, తేనె టీగల పెంపకం, మొదలైన వాటిని చేపట్టి రైతులు ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం డీన్ డాక్టర్ చీనానాయక్, శాస్త్రవేత్తలు డాక్టర్ కె. నాగరాజు, ఎ. ప్రశాంత్, ఆర్. కె. వేంకట లక్ష్మి, ఆర్. శ్రీనివాస రావు, సూపరింటెండెంట్, జి. కరుణాకర్, జూనియర్ అసిస్టెంట్ టి. జి ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ అధికారులు నాగరాజు, కరుణాకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో గెస్ట్ లెక్చరర్లకు శుభవార్త... జీతాలు పెంచిన రాష్ట్ర ప్రభుత్వం

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్లకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. వారి పారితోషికాలను గణనీయంగా పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సోమవారం నాడు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు (జీఓ) జారీ చేసింది. పెంచిన వేతనాలు తక్షణమే అమల్లోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.తాజాగా విడుదల చేసిన జీఓ ప్రకారం, గెస్ట్ లెక్చరర్లకు ప్రస్తుతం గంటకు చెల్లిస్తున్న రూ.150 పారితోషికాన్ని రూ.375 కు పెంచారు. దీంతో పాటు, నెలకు గరిష్ఠంగా పొందగల వేతనాన్ని రూ.27,000గా ప్రభుత్వం నిర్ధారించింది. ఈ నిర్ణయం రాష్ట్రంలోని 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న 1,177 మంది గెస్ట్ లెక్చరర్ల కుటుంబాలకు ఆర్థికంగా చేయూతనివ్వనుంది.రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా లోకేశ్ ఈ విషయంపై ప్రత్యేకంగా దృష్టి సారించి, గెస్ట్ లెక్చరర్ల వేతనాల పెంపునకు చొరవ చూపినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. దీర్ఘకాలంగా ఉన్న గెస్ట్ లెక్చరర్ల అభ్యర్థన మేరకు ప్రభుత్వం ఈ సానుకూల నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వేతనాల పెంపుదల వారిలో నూతనోత్సాహాన్ని నింపుతుందని, విద్యా బోధన మరింత మెరుగుపడటానికి దోహదపడుతుందని అధికారులు భావిస్తున్నారు.

# ప్రజా ఫిర్యాదుల వేదికగా 373 ఆర్జీలు...

కాకినాడ, మే 12 (నిజం ప్రతినిధి):ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులను నాణ్యతతో , అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా సకాలంలో పరిష్కరించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం(పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, జిల్లా పరిషత్ సీఈఓ వివి లక్ష్మణరావు , హౌసింగ్ పీడీ ఎన్ వీ వీ. సత్యనారాయణ, సి పి ఓ త్రినాద్ ఇతర అధికారులతో కలిసి హాజరై, కాకినాడ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు..ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి



అవకాశాలు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, మత్స్యకార భరోసా , డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం వంటి అంశాలకు చెందిన మొత్తం 373 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఅర్జీదారుల అర్జీలు పరిష్కరించే టప్పుడు జిల్లా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి మాత్రమే ఎండార్స్ మెంట్ వెయ్యాలని ఆయన సూచించారు. సక్రమంగా పరిష్కరించని వాటిని రెండు స్థాయిలలో ఆడిట్ జరిపి మరల రీ ఓపెన్ చేస్తారని అలా ఎక్కువ దరఖాస్తులు రీ ఓపెన్ చేసిన శాఖ అధికారులకు మెమోలు జారీ చేయడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి %వీవవనెశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.అర్జీదార్లు వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని కాకినాడ జిల్లా కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి విడదల రజిని అవినీతికి పాల్పడుతూ, అవినీతి పరులకు అండగా నిలిచారు...

**- ముద్దాయిని అరెస్టు చేసే క్రమంలో రజిని వ్యవహరించిన తీరు సిగ్గుచేటు**
**- నేరస్తుడ్ని అరెస్టు చేయడం తప్పా..?**
**- సీఐపై మాజీ మంత్రి పేర్ని నాని వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లవేసినట్లుంది**
**-జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్)మే:12చిలకలూరిపేట: రాష్ట్ర మంత్రిగా పనిచేసి, చట్టాల పట్ల అవగాహన ఉండి, రాజ్యాంగ బద్దంగా నడుచుకోవాల్సిన మాజీ మంత్రి విడదల రజిని ఇందుకు విరుద్దంగా వివిధ కేసుల్లో ముద్దాయిగా ఉన్న వ్యక్తిని అరెస్టు చేసే క్రమంలో వ్యవహరించిన తీరు సిగ్గుచేటని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వివిధ కేసుల్లో ముద్దాయిగా ఉన్న వ్యక్తిని తన వాహనంలో ఉంచుకొని, పోలీసులు అరెస్టు చేయటానికి వచ్చిన సమయంలో రాద్దాంతం చేసి, ముద్దాయిని అరెస్టు చేయనీయకుండా పోలీసు విధులను ఆటంకపరిచటమే కాకుండా ఏదో జరిగినట్లు సీన్ క్రియేట్ చేసి ప్రచార ప్రాపకాండకు తెరతీశారని మండి పడ్డారు. తన ఐదేళ్ల కాలంలో విడదల రజిని ఎన్నో అవినీతి, అక్రమాలకు పాల్పడి ప్రజల సొమ్మును దోచుకున్నారని, ఇదే రీతిలో తన అనుచరులు కూడా దోపిడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఆమె చేస్తున్న అవినీతిని చూసి, తాము ఎందుకు చేయకుడదని మాజీ మంత్రి రజిని అనుచరులు వివిధ రకాలుగా ప్రజలను మోసం చేసి డబ్బులు వసూలు చేశారని గుర్తు చేశారు. బయట వ్యక్తుల వద్ద అవినీతికి పాల్పడటమే కాకుండా రజిని అనుచరుడు మానుకొండ శ్రీకాంత్ రెడ్డి సొంతపార్టీ వారి వద్ద అవినీతికి పాల్పడటం సిగ్గుచేటని మండి పడ్డారు. అంగన్‌వాడీల కోసం కోడిగుడ్లు సరఫరా చేసే కాంట్రాక్ట్ ఇప్పిస్తానని అప్పట్లో ఆ పార్టీలో ఉన్న నాయకుడు రత్నారెడ్డి దగ్గరకూడా డబ్బులు వసూలు చేయడం, ఆ విషయాన్ని రజిని దృష్టికి తీసుకెళ్లినా



పట్టించుకోకపోవడంతో లాభంలేదని రత్నారెడ్డిలాంటి అనేక మంది నాయకులు పార్టీని సైతం వీడారని గుర్తు చేశారు. తాను అవినీతికి పాల్పడి, తన అనుచరులను అవినీతిని ప్రోత్సహించటమే కాకుండా వారిని వెనుక వేసుకోరావడానికి సిగ్గులేదా.. అని ప్రశ్నించారు. ప్రతి విషయాన్ని తనకు అనుకూలంగా మార్చుకొనే సమర్ధత విడదల రజినిది అని బాలాజి వివరించారు. అవినీతికి పాల్పడిన ముద్దాయిని కాపాడటానికి ప్రయత్నించి పోలీసు విధులను ఆటంకపరిచి, ఆ తప్పును పోలీసుల మీదకు నెట్టడానికి రజిని అండ్ కో ఆడుతున్న నాటకాలు ప్రజలు గమనిస్తున్నారని వెల్లడించారు. ఈ విషయంలో వైసీపీ అధినాయకత్వం ఆమెను మందలించాల్సింది పోయి, రజినిని పరామర్శల పేరు తో కొత్త డ్రామాలకు తెరతీశారని మండిపడ్డారు. పరామర్శకు వచ్చిన నాయకులు, మాజీ మంత్రి పేర్ని నాని తన విధి ప్రకారం నడుచుకున్న రూరల్ సీఐ సుబ్బానాయుడుపై వ్యక్తిగత విమర్శలకు దిగడం, ఆయన కుటుంబం గురించి మాట్లాడం, బ్లాక్‌మెయిల్ చేయడం సహించరానిదన్నారు. మాజీ మంత్రి పేర్ని నాని సభ్యత సంస్కారం గురించి, చట్టం గురించి మాట్లాడటం చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు. గత తమ పరిపాలనను ఒకసారి గుర్తు చేసుకోవాలని హితవు పలికారు. మరోవైపు తాను బీసీ మహిళనని పదేపదే చెప్పుకుంటున్న మాజీ మంత్రి విడదల రజిని తన పాలన కాలంలో బీసీలకు ఏం చేశారో చెప్పాలంటూ ప్రశ్నించారు. అవినీతి కేసులో ముందస్తు బెయిల్‌పై ఉన్న మాజీ మంత్రి విడదల రజిని అవినీతి పరులను వెంటేసుకు తిరగడం సహేతుకం కాదన్నారు. బెయిల్ ఇచ్చిన సందర్భంగా న్యాయమూర్తి విధించిన షరతులను రజిని తుంగలో తొక్కారని, అందువల్ల బెయిల్ రద్దు చేసి రజినిని అరెస్టు చేయాలని కోరారు. మరోవైపు పోలీసు విధులకు ఆటంకం కల్పించిన విడదల రజినిపై కేసు నమోదు చేసి ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని బాలాజి కోరారు.

# పేద, నిరుపేద ప్రజలకు సీఎం సహాయ నిధి అండగా నిలుస్తోంది

**- రూ.14,78,500 విలువైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్**

జయశంకర్ భూపాలపల్లి, (నిజం చెపుతాం) మే 11: పేద, నిరుపేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భూపాలపల్లి కి సంబంధించిన మొత్తం 35 మందికి సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు రూ.14,78,500 విలువ కలిగిన చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. ఆపదలో సీఎం సహాయనిధి ఆపద్బాంధులా ఆదుకుంటుందని తెలిపారు. మానవతా దృక్పథంతో సీఎం రేవంత్ రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజలను ఆదుకునేందుకు ప్రజా ప్రభుత్వ అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే గుర్తు చేశారు.యువతకు ఉద్యోగాల కల్పనే ప్రజా ప్రభుత్వ ధ్యేయం:నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగావకాశాలను కల్పించడమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే జీఎస్సార్ అన్నారు.






ఇటీవల పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన జాబ్ మేళాలో వివిధ ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాలు పొందిన మొత్తం 146 మందికి ఈరోజు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆఫర్ లెటర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పదో తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, బీటెక్ చదివిన నిరుద్యోగ యువత దాదాపుగా రాష్ట్రంలో 25 నుంచి 30 లక్షల వరకు ఉంటారని అన్నారు. నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగావకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్ అంతా డిజిటల్ యుగంగా మారబోతోందని తెలిపారు. ఈనేపథ్యంలో వివిధ రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా యువతలో సాంకేతిక నైపుణ్యం పెంపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు. యువత ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకునేందుకు నైపుణ్యాలను పెంపొందించడానికి ప్రభుత్వం హైదరాబాద్‌లో స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసిందన్నారు. స్కిల్ యూనివర్సిటీ అనేది దేశంలో మరెక్కడా లేదని అన్నారు. సమీప భవిష్యత్‌లోనే అన్ని జిల్లాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ని అందుబాటులోకి తీసుకువచ్చామని అన్నారు. రాష్ట్ర ప్రగతిలో యువత భాగస్వామ్యం కావాలన్నారు. యువత భవిష్యత్తు పట్ల పరిశ్రమలను తీసుకువచ్చి తద్వారా లక్షలాదిమందికి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు పట్టణ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

# పదవ తరగతిలో జిల్లా టాపర్ బాదావత్ పరమేశ్వరికి సన్మానం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 12,( నిజం చెప్తా%శీ% న్యూస్).గోర్ సభ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోర్ సామాజిక వర్గానికి చెందిన లక్ష్మిపురం నివాసి బాదావత్ పరమేశ్వరి 10వ తరగతి విద్యార్థి బాధవత్ పరమేశ్వరి జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల తీగల వీని విద్యార్థిని పదవ తరగతిలో 579మార్కులు మహబూబాద్ జిల్లాలో టాపర్ గా నిలిచింది. ఆ చిన్నారికి తండాలో ఈరోజు ఉదయం సన్మానించడం జరిగింది. ఈ సన్మాన సభకు అజ్మీరా బిచ్య నాయక్, జరుపుల వీరన్న నాయక్ లు సభాధ్యక్షులుగా వ్యవహరించారు. సన్మాన కర్తలుగా, బానోత్ మంగీలాల్ నాయక్, గోర్ సభ రాష్ట్ర అధ్యక్షులు మైస శ్రీనివాస్, టి పి టి ఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు సన్మానించారు. వక్తలు సభను ఉద్దేశించి మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజం అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. దేశం ప్రగతి పథంలో అత్యున్నత స్థానానికి చేరుకున్నప్పుడే అందరికీ న్యాయం జరుగుతుందని ఆ సభ వ్యక్తం చేశారు. గోర్ సామాజిక వర్గానికి చెందిన పిల్లలు ఈ మధ్యకాలంలో విద్యలో ముందంజలో ఉన్నారని కొనియాడారు. పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలను విధిగా ప్రభుత్వ పాఠశాలలోనే పంపి చదివించుకోవాలి. మన తాండాలలోని ప్రభుత్వ పాఠశాలలో చదివించుకోవాలి. ప్రైవేటు పాఠశాలలకు విద్యార్థులను పంపించి ఆర్థికంగా నష్టపోవద్దని సూచించారు. తండానాయకులు విద్యావంతులు పిల్లల తల్లిదండ్రులు తండా బడులను తరచుగా పర్యవేక్షించాలని కోరారు. ఈ సభలో పాల్గొన్న నాయకులు అమూల్యమైన సందేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అర్జున్



చౌహాన్ బొమ్మగాని కలమసత్యం ఎలా వాసు సీనియర్ నాయకులు ఉపసర్పంచ్ అజ్మీర వీరన్న, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాంకుడోత్ నవీన్, డాక్టర్ ఉదయశ్రీ గ్రామస్తులు పాల్గొని సన్మానించినారు.

# వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అరెస్టులు సక్రమమా....

**- చట్టప్రకారం ఇప్పుడు చేసేవి అక్రమమా? : టీడీపీనేతలు**
**- జగన్ హాయాంలో టీడీపీనేతల అరెస్ట్ లన్నీ చట్టప్రకారమే జరిగాయా రజనీ?**
**- టీడీపీ బీసీనేతలు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, చింతకాయల అయ్యన్నపాత్రుడిపై తప్పుడు కేసులు పెట్టినప్పుడు రజనీ ఎందుకు మాట్లాడలేదు?**
**- వాటర్ ప్లాంట్ ప్రారంభానికి వెళ్లిన ప్రత్తిపాటిని అడ్డుకొని, ఆయనపై తప్పుడు కేసులు పెట్టించినప్పుడు రజనీకి చట్టం గుర్తురాలేదా?**
**- మోసగాడు శ్రీకాంత్ రెడ్డి అరెస్ట్ తో రాష్ట్రమే ఆందోళనకు గురవుతుందన్నట్టు రజనీ వ్యవహరించింది**
**- బీసీమహిళలనని చెప్పుకునే ఓసీ రజనీ. బీసీలపై ఆమెది కపటప్రేమ.**
**- శ్రీకాంత్ రెడ్డి అరెస్ట్ పై వైసీపీనేతల వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉన్నాయి**
**- తన దోపిడీ కోసం ప్రశాంతమైన చిలకలూరిపేటను రజనీ అరాచకాలు, ఫ్యాక్షన్ అడ్డాగా మార్చింది**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మే:12చిలకలూరిపేట నియోజకవర్గంలో రజనీ చేసిన అవినీతి, ప్రజలకు చేసిన మంచిపై ఆమె బహిరంగ చర్చకు రావాలన్న టీడీపీనేతలుఏ నోటీసులు ఇచ్చి గతంలో చంద్రబాబును అన్యాయంగా అరెస్ట్ చేశారో రజనీ చెప్పాలి : షేక్ కరిముల్లా (టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి)తప్పుడు పనులు చేసిన వారిని కాపాడేందుకు మాజీమంత్రి రజనీ ప్రయత్నించడం సిగ్గుచేటని, వైసీపీ ప్రభుత్వం గతంలో ఏ నిబంధనల ప్రకారం తప్పుచేయని టీడీపీ నేతల్ని అన్యాయంగా అరెస్ట్ చేసిందో రజనీ చెప్పాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా ప్రశ్నించారు. మాజీముఖ్యమంత్రి అని కూడా చూడకుండా చంద్రబాబు అరెస్ట్ సమయంలో వైసీపీ ఎంత నిరంకుశత్వంగా వ్యవహరించిందో రాష్ట్ర ప్రజానీకం చూసిందన్నారు. పల్నాడు జిల్లా ఆత్మకూరుకు వెళ్లకుండా చంద్రబాబును అడ్డుకొని ఆయన ఇంటి గేటుకు తాళాలు వేయించింది మీరు కాదా అని కరిముల్లా ప్రశ్నించారు.చిలకలూరిపేట నియోజకవర్గవ్యాప్తంగా ఎవరికి ఏ పని కావాలన్నా పర్సంటేజీలు వసూలు చేసిన ఘనత రజనీదని, ఆమె అవినీతి దాహానికి పోలీస్ శాఖ బలైందన్నారు. 5గురు సీ.ఐ లు ఏకంగా వీ,ఆర్ కు వెళ్లడమే అందుకు నిదర్శమని కరిముల్లా తెలిపారు. సొంత పార్టీకే తలనొప్పిగా మారిన రజనీ తీరు సహించలేకనే ఆమెను వైసీపీ అధిష్టానం గుంటూరుకు పంపిందన్నారు. ఆమె అవినీతి జాబితా చాంతాడును కూడా మించిపోతుందన్నారు.

**ప్రత్తిపాటి శరత్ ను అరెస్ట్ చేయించినప్పుడు రజనీకి నిబంధనలు గుర్తు రాలేదేం? : గంగా శ్రీనివాసరావు (మున్సిపల్ ఫ్లోర్ లీడర్)....**

తన అక్రమ సంపాదనకు సహకరించిన వారిని పోలీసుల అరెస్ట్ చేయకుండా మాజీమంత్రి రజనీ వ్యవహరించిన తీరు సిగ్గుచేటని, చిలకలూరిపేట ఎమ్మెల్యేగా గెలిచిన రజనీ.. తన కార్యకలాపాలకు వినియోగించుకున్న భవనానికి అద్దెకూడా కట్టలేదని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు తెలిపారు. రాజకీయాలతో సంబంధంలేని ప్రత్తిపాటి శరత్ ను అన్యాయంగా అరెస్ట్ చేయించినప్పుడు రజనీకి నిబంధనలు ఎందుకు గుర్తురాలేదని శ్రీనివాసరావు ప్రశ్నించారు. కోటప్పకొండ తిరునాళ్లకు వచ్చిన సొంత పార్టీ ఎంపీపై రజనీ చేయించిన దాడి ఇప్పటికీ ప్రజలు మర్చిపోలేదన్నారు. రజనీ తన హాయాంలో పేట నియోజకవర్గానికి చేసిన మంచిపై బహిరంగ చర్చకు రావాలని శ్రీనివాసరావు సూచించారు.

**రజనీ ఇప్పటికైనా తన తప్పులు ఒప్పుకుంటే ప్రజలు సంతోషిస్తారు : ముద్దన నాగేశ్వరరావు (యడ్లపాడు మాజీ మండలఅధ్యక్షులు)...**

శ్రీకాంత్ రెడ్డిని అరెస్ట్ చేస్తే రాష్ట్రమే ఆందోళనకు గురవుతుందన్నట్టుగా రజనీ వ్యవహరించిందని, ఆమె చేసిన అరాచకాలు..దోపిడీ ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని యడ్లపాడు మాజీమండలాధ్యక్షులు నాగేశ్వరరావు తెలిపారు. తన హాయాంలో రజనీ కుల రాజకీయాలకు తెరలేపి పచ్చని పల్లెల్లో చిచ్చుపెట్టిందన్నారు. ఆమె ఇప్పటికైనా తన తప్పు తెలుసుకొని రాజకీయ సన్యాసం తీసుకుంటే ప్రజలు సంతోషిస్తారని, అలా కాకుండా జేబులు కొట్టేసినవారిని, మోసగాళ్లని కాపాడే ప్రయత్నం చేస్తే ఆమె త్రీవంగా నష్టపోతుందన్నారు.

**అప్పులు చేసి ప్రజల్ని మోసం చేసి పారిపోయిన శ్రీకాంత్ రెడ్డి, రజనీ పంచన చేరాకే కోటీశ్వరుడు అయ్యాడు : ఎం.వీ.రత్నారెడ్డి (టీడీపీ నాయకులు)...**

2019కి ముందు మానుకొండ శ్రీకాంత్ రెడ్డి ఎవరో నియోజకవర్గప్రజలకు తెలియదని, అప్పులు చేసి తన పొలం తాకట్టు పెట్టి యడ్లపాడులో ఒక సినిమా హాల్ నిర్వహిస్తూ వ్యాపారం పేరుతో ప్రజల్ని మోసగించాడని, అలాంటి వ్యక్తి తరువాత రజనీ



పంచన చేరి కోటీశ్వరుడు అయ్యాడని టీడీపీ నాయకులు రత్నారెడ్డి తెలిపారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన నెలలోనే తాకట్టులో ఉన్న తన పొలం విడిపించుకొని, భారీ భవనం కట్టించాడని అంతసొమ్ము అతనికి ఎలావచ్చిందో రజనీ చెప్పాలని రత్నారెడ్డి డిమాండ్ చేశారు. శ్రీకాంత్ రెడ్డిని నమ్మి తాను డబ్బులు ఇచ్చి మోసపోయాయని, అతని అరెస్ట్ సమయంలో అతని బంధువు తనకు వీడియో కాల్ చేసి, తాను పెట్టిన కేసు వెనక్కు తీసుకోవాలని చెప్పాడన్నారు.

**టీడీపీ బీసీ నేతల్ని అన్యాయంగా అరెస్ట్ చేసినప్పుడు బీసీ నాయకురాలినని చెప్పుకునే రజనీ ఎందుకు స్పందించలేదు? : తుపాకుల అప్పారావు (రాష్ట్ర బీసీ నాయకులు)....**

శ్రీకాంత్ రెడ్డిని పోలీసుల నుంచి రక్షించడానికి రజనీ గజకర్ణ,ఘోకర్ణ విద్యలు ప్రదర్శించిందని, బీసీ మహిళలనని చెప్పుకునే రజనీకి తాను మంత్రిగా ఉన్నప్పుడు బీసీలు గుర్తురాలేదా అని అప్పారావు ప్రశ్నించారు. టీడీపీ బీసీ నేతలు అచ్చెన్నాయుడు, కొల్లురవీంద్ర, చింతకాయల అయ్యన్నపాత్రుడు, విజయ్, బుద్దావెంకన్నలపై వైసీపీ ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడినప్పుడు రజనీ ఎక్కడుందన్నారు? రేపల్లెలో చిన్నారి అమరనాథ్ గౌడ్ ను అతికిరాతకంగా వైసీపీ వాళ్లు చంపినప్పుడు, నందం సుబ్బయ్యను హత్యచేసినప్పుడు, వేలమంది బీసీలపై తప్పుడు కేసులు పెట్టినప్పుడు రజనీ ఆనాడు వైసీపీప్రభుత్వాన్ని ఎందుకు%జ% ప్రశ్నించలేదని అప్పారావు నిలదీశారు. రజనీ బీసీ కారని, బీసీనని చెప్పుకునే ఓసీఅని, బీసీలపై ఆమెది కపటప్రేమని, వెనుకబడిన వర్గాల ప్రజలు ఆమె మాటలు నమ్మరని అప్పారావు తెలిపారు.

**తాను చేయించింది తప్పు కానప్పుడు ఇప్పుడు జరిగింది తప్పెలా అయిందో రజనీ చెప్పాలి : నెల్లూరి సదాశివరావు (నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త)....**

శ్రీకాంత్ రెడ్డిని అరెస్ట్ చేసినప్పుడు రజనీకి మద్ధతుగా వైసీపీనేతలు మాట్లాడిన మాటల్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, తన దోపిడీకోసం ప్రశాంతంగా ఉండే చిలకలూరిపేటను రజనీ అరాచకాలు, దుర్మార్గాలు, ఫ్యాక్షనిజానికి నిలయంగా మార్చిందని నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త సదాశివరావు ఆగ్రహం వ్యక్తంచేశారు. దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా రజనీ... వైసీపీ నేతలు మాట్లాడారని, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్ ను హైదరాబాద్ విమానాశ్రయంలో ఎలా అరెస్ట్ చేయించారో, విజయవాడలో ఎన్ని స్లేషన్లు తిప్పి వేధించారో రజనీ మర్చిపోయినా, నియోజకవర్గ ప్రజలు మర్చిపోలేదన్నారు. అప్పుడు తప్పు కానిది, ఇప్పుడు తప్పెలా అయిందో రజనీ, ఆమెకు మద్ధతు పలికిన వైసీపీనేతలు చెప్పాలని సదాశివరావు డిమాండ్ చేశారు. పట్టణ ప్రజలకు తాగునీరు అందించే వాటర్ ప్లాంట్ పున:ప్రారంభానికి వెళ్లిన మాజీమంత్రి ప్రత్తిపాటిపై పోలీసులతో చేయించిన దాష్టీకంపై రజనీ సమాధానం చెప్పాలన్నారు. మంత్రిగా ఉన్నప్పుడు రూ.5 కోట్ల వ్యయంతో ప్రత్తిపాటి ప్రారంభించిన వాటర్ ప్లాంట్ ను రజనీ కావాలనే పాడు పెట్టించారని, తిరిగి రూ.60లక్షల సొంత నిధులతో దాన్ని బాగుచేసి ప్రారంభించడానికి వెళ్లిన మాజీమంత్రి ప్రత్తిపాటిని అడ్డుకొని, ఆయనపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టించింది వాస్తవం కాదా అని, అలా చేయమని రజనీకి ఏం చట్టం చెప్పిందన్నారు. ఐ-టీడీపీ కో ఆర్డినేటర్ పిల్లికోటిని అన్యాయంగా అరెస్ట్ చేయించి, పోలీసులో చిత్రహింసలు పెట్టించి, పైశాచిక ఆనందం పొందింది రజనీ కాదా అని సదాశివరావు ప్రశ్నించారు. పవిత్ర పుణ్యక్షేత్రం కోటప్పకొండ తిరునాళ్లను కూడా రజనీ, ఆమె అనుచరులు రణక్షేత్రంగా మార్చి దౌర్జన్యాలకు తెగబడ్డారన్నారు. ఆనాడు రజనీ వ్యవహరించిన తీరుని, ఆమె చెప్పిందల్లా చేసిన పోలీసుల్ని ప్రశ్నించినందుకు ప్రత్తిపాటి, టీడీపీనేతలపై తప్పుడు కేసులు పెట్టమని ఏ చట్టం చెప్పిందని సదాశివరావు ప్రశ్నించారు. ఆనాడు తిరునాళ్ల ఘటనల్లో అరెస్ట్ చేసినవారిని కోర్టులో హాజరుపరచకుండా పోలీసులతో థర్డ్ డిగ్రీలు ప్రయోగించిన రజనీ, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని నేరస్తుడైన శ్రీకాంత్ రెడ్డి అరెస్ట్ ను అడ్డుకున్నారో చెప్పాలన్నారు.

# గార్ల మండల నూతన తెలుగుదేశం కమిటీ


**- ఏకగ్రీవ ఎన్నిక.**
**- అధ్యక్షులుగా ఎలమారెడ్డి కృష్ణారెడ్డి,**
**- ప్రధాన కార్యదర్శిగా కత్తిసత్యం గౌడ్.**



గార్ల, మే 12, నిజం న్యూస్: - గార్ల మండల తెలుగుదేశం సంస్థాగత ఎన్నికలు మే 12న టిడిపి ఆఫీసులో జరిగినవి. నూతనంగా తిరిగి మరల గార్ల మండల టిడిపి అధ్యక్షులుగా ఎలమారెడ్డి కృష్ణారెడ్డిని, తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే ప్రధాన కార్యదర్శిగా కత్తి సత్యం గౌడ్ ను, ఉపాధ్యక్షులుగా బానోతు రాంజీ, కార్యదర్శులుగా, నూతన పాటి ప్రభాకర్, జాస్తి రాజా, మేడిపల్లి దశరద్,సహాయ కార్యదర్శిగా, శిరిమర్తి వీరన్న, తానం శ్రీనివాస్ రెడ్డి, షేక్ కాసింబి, కోశాధికారిగా, సుంకర ఉపేందర్, మరియు కమిటీని బాడీని, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎండి ఇమామ్ పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ సుజ్ఞాన ప్రసాదరావు, తెలుగుదేశం ఫౌండర్, కోటేశ్వరరావు బిచ్చ, గురువయ్య, పిడమర్తి రమేషు, శివాజీ కత్తి యాదగిరి శ్రీను తదితరులు ఈ ఎన్నికల కార్యక్రమంలో పాల్గొన్నారు.పార్టీ ఎన్నికల కంటే ముందు కీర్తిశేషులు ఎన్టీ రామారావు కు పూలదండ వేసి అనంతరం జెండా ఆవిష్కరణ చేశారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ టౌన్ రిపోర్టర్ మే 12 (నిజం న్యూస్ )ప్రజావాణిలో ఫిర్యాదు చేసే దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు సోమవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) వత్సల్ టొప్పో తో కలిసి ప్రజావాణిలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు ఈ సందర్భంగా బయ్యారం మండలం ఇరుసులాపురం గ్రామానికి చెందిన రామగిరి శ్రీను తను వికలాంగుడినని తన తండ్రి కూడా వికలాంగుడని తన తల్లి పేరు మీద ఇందిరమ్మ ఇల్లు కమిటీ ద్వారా జాబితాలో వచ్చిందని కానీ తర్వాత గ్రామ కార్యదర్శి తన తల్లికి 57 సంవత్సరాలు ఉన్నందున ఇల్లు మంజూరుకు అర్హత లేదని అంటున్నారని దయచేసి తన తల్లి పేరు మీద ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఇవ్వగలరని కోరారు.మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామానికి చెందిన వంగూరి స్రవంతి తన భర్తకు దూరంగా ఉంటూ పాపతో ఒంటరిగా జీవిస్తున్నానని ప్రస్తుతం తన అమ్మమ్మ దగ్గర ఉంటున్నానని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఉపాధి కొరకు కాంట్రాక్టు జాబ్ కానీ అంగన్వాడి లో ఉద్యోగం గానీ ఇప్పించగలరని కోరారు అదేవిధంగా తన అమ్మమ్మ పేరు మీద ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ జాబితాలో వచ్చినప్పటికీ గ్రామ కార్యదర్శి తన అమ్మమ్మ 60 ఏళ్ళు ఉన్నదని అర్హత కాదని చెప్పారు..తనకున్న 112 గజాల స్థలంలో ఇల్లు కట్టుకోవడానికి ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ చేయాలని కోరారు మహబూబాబాద్ పట్టణం రెడ్డి బజారుకు చెందిన కె.జ్యోతి తనకు డాక్టర్ కుమారస్వామి హాస్పిటల్ వద్ద 96 గజాల ఇంటి స్థలం ఉన్నదని దానిని ఇతరులు ఆక్రమించి రేకుల షెడ్డు నిర్మించుకున్నారని అట్టి నా యొక్క స్థలాన్ని తిరిగి నాకు అప్పగించగలరని కోరారు ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబందించి ఈ రోజు ప్రజావాణి లో వచ్చిన (85) దరఖాస్తులను పరిష్కారం కొరకు అధికారులను ఆదేశించారు ఈ ప్రజావాణి లో డిసిఒ వెంకటేశ్వర్లు, సి.పి.ఓ సుబ్బారావు, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, సర్వే ల్యాండ్ సహాయ సంచాలకులునరసింహమూర్తి ,బి.సి.డెవలప్మెంట్ అధికారి నరసింహా స్వామి, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, డిపిఓ హరిప్రసాద్ జి.ఎం.ఇండస్ట్రీస్ శ్రీమన్నారాయణ రెడ్డి, ట్రైబల్ వెల్ఫేర్ ఉపసంచాలకులు దేశారాం హౌసింగ్ అధికారి రాజయ్య ఎల్.డి.ఎం సత్యనారాయణ మూర్తి, అడిషనల్ డిఆర్డిఏ జయశ్రీ, పెన్షన్ విభాగం అధికారి శంకర్ కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ పవన్ కుమార్, వివిధ మండలాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాలలో అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేయాలి

**- హెచ్ఎం వార్డెన్ ల అవినీతిని అరికట్టాలి.**



మహబూబాబాద్ జిల్లా ప్రతిని ధి, మే 12, (నిజం చెపుతా%శీ% న్యూస్)మహబూబాబాద్ జిల్లా పరిధిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్నటువంటి హెచ్ఎంలు , వార్డెన్ ల డిప్యూటేషన్ లు రద్దుచేసి వారి అవినీతిని అరికట్టాలని ఎస్సీ ఎస్టీ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు పొన్నాల యుగంధర్ సోమవారం రోజు ఒక ప్రకటనలో విడుదల చేశారు ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ, మహబూబాబాద్ జిల్లా గిరిజన ఆశ్రమ పాఠశాలలో హెచ్ఎం వార్డెన్ ల అవినీతిపై విచారణ చేపట్టాలని వారు కోరారు. కొంతమంది హెచ్ఎంలు వార్డెన్లు మహబూబాబాద్ లోని బాలికల హాస్టల్ పత్తిపాక హాస్టల్ కురవి హాస్టల్ కి పరిమితమయ్యారని వారన్నారు. వాస్తవానికి వారి పోస్టు వేరే పాఠశాలలో ఉన్నప్పటికీ గత 10 సంవత్సరాల నుండి అధికారులకు లంచాలు ఇస్తూ మానుకోటలోనే పరిమితమైపోయారని వారు ఆవేదన వ్యక్తం చెందారు. వార్డెన్ హెచ్ఎంలుగా కొన్ని ఏళ్ల నుండి ఈ పాఠశాలలో పనిచేస్తూ అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని వారిపై అధికారులు విచారించి వారి యొక్క డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని వారన్నారు. జిల్లాలో ఏ అధికారి వచ్చిన వారికి ముడుపులు ముట్టజెప్పి ఈ ప్రాంతంకి పరిమితమైన వార్డెన్ హెచ్ఎం లను వారికి కేటాయించిన పాఠశాలలో పనిచేయాలని ఆ రకంగా అధికారులు చొరువ చూపాలని వారన్నారు. ఇన్ని సంవత్సరాల నుండి ఈ పాఠశాలలకు కొత్త వార్డులను కొత్త హెచ్ఎం లను రానీయకుండా అక్రమంగా డిప్యూటీషలను ఏర్పాటు చేసుకొని ధనార్జన దేంగా విద్యార్థుల సొమ్ము కాజేస్తున్నారని వారు అన్నారు. అధికారులు కూడా ఒక్క నెలలోనే పై అధికారులకు సంబంధం లేకుండా ఆర్డర్స్ తీస్తున్నారని వారు అన్నారు. పై అధికారికి ముడుపులు అప్పజెప్పితే ఎంతటి పనైనా చాలా సులభంగా అవుతుంది. అని వారు అన్నారు. ఇటీవల కాలంలో ముడుపులు అప్పజెప్పిన వారికి వెంటనే ఆర్డర్స్ వస్తున్నాయని ఇంత ఘోరమైన అవినీతికి పాల్పడుతున్న వారిని గుర్తించి వారిపై తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు ఇట్టి విషయంపై ఏటునాగారం పిఓ భద్రాచలం పిఓ లు స్పందించకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామని వారన్నారు మహబూబాబాద్ జిల్లా పరిధిలో శాశ్వత ఏ టి డి ఓ డి డి లేనందున ఆశ్రమ పాఠశాలలో జరిగే అటువంటి అవినీతిని అరికట్టే నాధుడు లేరని వారు అన్నారు. శాశ్వతంగా పరిమితి అయిన హెచ్ఎం లు వార్డెన్ ల పై వారి అక్రమ సంపాదనపై విచారణ చేపట్టాలని వారు కోరారు.

# చందుర్తిలో ఘనంగా గౌతమ బుద్ధుని జయంతి



చందుర్తి మే 12(నిజం న్యూస్):బుద్ధ పూర్ణిమ పురస్కరించుకొని చందుర్తి మండల కేంద్రంలోని గౌతమ బుద్ధుని విగ్రహం వద్ద చందుర్తి "జనతా గ్యారేజ్" ఆధ్వర్యంలో సోమవారం గౌతమ బుద్ధుని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు...ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, మాజీ సర్పంచ్ గొట్టే ప్రభాకర్ ,మాజీ ఎంపీటీసీ పులి రేణుక సత్యం గౌడ్, విగ్రహ దాత మోతే బాబు (ఎన్నారై) అతిథులుగా హాజరయ్యారు... గౌతమ బుద్ధుని విగ్రహానికి గ్రామపుర ప్రముఖులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రపంచ మానవాళికి చక్కటి జీవన విధానాన్ని అందించిన గౌతమ బుద్ధుడు గొప్ప దర్శనీయకుడని కొనియాడారు.. గౌతమ బుద్ధుని బోధనలు




ప్రపంచం మొత్తానికి ఆదర్శనీయమని అన్నారు.. అనంతరం విగ్రహ దాత మోతే బాబు ను శాలువాతో సన్మానించారు.. ఈ కార్యక్రమంలో .. జనతా గ్యారేజ్ యజమాని మహమ్మద్ అజ్జు, కత్తి తిరుపతి గౌడ్, గుగ్గిళ్ళ గంగాధర్ గౌడ్, పిట్టల బాబు,ఓరగంటి విజయ్, మహమ్మద్ జాకీర్, దీవకొండ ప్రవీణ్ రావు, అమృత తుల్య మధు, నక్క యాకూబ్, మేడిశెట్టి మధు పాల్గొన్నారు.

# బండారి రాజారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 12 ( నిజం చెపుతాం ) ప్రముఖ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కాప్రా మున్సిపల్ మాజీ చైర్మన్, ఉప్పల్ శాసనసభ నియోజకవర్గ తొలి శాసనసభ్యుడు, టిటిడి బోర్డు మాజీ సభ్యుడు ,సంఘ సేవకుడు ,నిగర్వి ,విలువలకు ప్రాధాన్యత ఇచ్చే రాజకీయ నాయకుడు దివంగత బండారి రాజిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసిన బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్).ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు దయాకర్ రావు , వేముల ప్రశాంత్ రెడ్డి ఎమ్మెల్యే కేపీ వివేక నంద గౌడ్, ముఠా గోపాల్, ఎమ్మెల్సీ దాశోజు శ్రవణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే గంద్ర వెంకటరమణారెడ్డి టిఆర్ఎస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ జెడ్పీ ఛైర్ పర్సన్ తుల ఉమ ,గెల్లు శ్రీనివాస్ యాదవ్, చిరుమల్ల రాకేష్ , గజ్జెల నాగేష్, వాసుదేవా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారత్ సత్తా ఏంటన్నది పాక్ కు అర్థమైందని వెల్లడి

సరిహద్దులు దాటకుండానే వాటిని మన గగనతల రక్షణ వ్యవస్థ కూల్చివేసింది. అంతేకాదు, పాక్ రక్షణ వ్యవస్థలను మన మిస్సైళ్లు ఛిన్నాభిన్నం చేశాయి. పాక్ గర్వంగా చెప్పుకునే క్షిపణులు, రక్షణ వ్యవస్థలను భారత్ నిర్వీర్యం చేసింది. పాక్ వైమానిక స్థావరాలు, రాడార్ స్టేషన్లలో భారత క్షిపణులు విధ్వంసం సృష్టించాయి.కాల్పుల విరమణకు పాక్ ప్రపంచ దేశాలను వేడుకుందిఉగ్రవాద శిబిరాలపై భారత క్షిపణులు, డ్రోన్లు కచ్చితత్వంతో కూడిన దాడులు చేశాయి. సాంకేతిక యుద్ధంలో భారత్ ఆయుధ సంపత్తిని ప్రదర్శించడమే కాదు, పరిణతితో వ్యవహరించింది. మేడిన్ ఇండియా రక్షణ వ్యవస్థలు ఎంత బలమైనవో, ఎంత శక్తిమంతమైనవో భారత్ ప్రదర్శించింది. కనీసం పాక్ యుద్ధ విమానాలు గాల్లోకి ఎగరలేని పరిస్థితిని భారత్ కల్పించింది. పాక్ మళ్లీ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడకుండా భారత్ బుద్ధి చెప్పింది. భారత్ దాడులతో బెంబేలెత్తిపోయిన పాకిస్థాన్... కాల్పుల విరమణకు ప్రపంచం దేశాలను వేడుకుంది. పాక్ డీజీఎంఓ కాల్పుల విరమణ చర్చలకు పరిగెత్తుకుంటూ వచ్చారు. ఇంకోసారి పాక్ ఎలాంటి దుందుడుకు చర్యలకు పాల్పడినా చావుదెబ్బ కొట్టేందుకు భారత్ దళాలు సిద్ధంగా ఉన్నాయి. సర్జికల్ స్ట్రయిక్స్, బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్... ఉగ్రవాదంపై భారత్ వైఖరిని స్పష్టంగా చెప్పాయి. ఇక భారత్ షరతుల మేరకే చర్చలు ఉంటాయిఈ యుగం యుద్ధాలది కాదు, ఉగ్రవాదానిది అంతకంటే కాదు. కానీ, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఎలాంటి చర్యలు, దాడులకు భారత్ వెనుకాడదన్న స్పష్టమైన సందేశాన్ని ఆపరేషన్ సిందూర్ ద్వారా పంపించాం. ఉగ్రవాదానికి అన్నపానీయాలు అందించే ఎవరినీ భారత్ వదిలిపెట్టదు. పాకిస్థాన్ బతకాలంటే ఉగ్రవాద శిబిరాలను తనంత తానుగా నిర్మూలించాలి. టెర్రరిజం, చర్చలు రెండూ ఏకకాలంలో ఉండవు. ఉగ్రవాదంపై భారత్ షరతుల మేరకే చర్చలు ఉంటాయి. అణ్వాయుధాలను అడ్డుపెట్టుకుని ఉగ్రవాదాన్ని పెంచి ప్రోత్సహిస్తూ పాక్ చేసే బెదిరింపులను ఇక సహించేదిలేదు. అణుశక్తి, అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే భారత్ చూస్తూ ఊరుకోదు" అని మోదీ స్పష్టం చేశారు.

# హైదరాబాద్‌లో సొనాటా సాఫ్ట్‌వేర్ కార్యాలయాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి




రాష్ట్రంలో మరిన్ని ప్రపంచస్థాయి కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, ఉద్యోగాల కల్పన, ప్రజా సంక్షేమం అనే నాలుగు కీలక అంశాలను సమతుల్యంగా ముందుకు తీసుకువెళుతున్నామని స్పష్టం చేశారు.తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఈ బృహత్తర లక్ష్య సాధనకు పారిశ్రామికవేత్తలు, నిపుణులు, ప్రజలు అందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించడంతో పాటు, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.రాష్ట్రంలో మరిన్ని ప్రపంచస్థాయి కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, ఉద్యోగాల కల్పన, ప్రజా సంక్షేమం అనే నాలుగు కీలక అంశాలను సమతుల్యంగా ముందుకు తీసుకువెళుతున్నామని స్పష్టం చేశారు.తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఈ బృహత్తర లక్ష్య సాధనకు పారిశ్రామికవేత్తలు, నిపుణులు, ప్రజలు అందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించడంతో పాటు, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# ప్రజల సమస్యలు నిర్లక్ష్యం హైడ్రా పేరుతో పక్కా ఇళ్ళను కూలగొట్టే ప్రయత్నం

**- ప్రజల గోడును పట్టించుకోని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
**- బాలాజీ నగర్ అరుంధతి నగర్ లో హైడ్రా మా,**
**- కూకట్పల్లి నల్లచెరువులో బుచ్చమ్మ అనే మహిళ చనిపోయింది,**
**- మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బ్యూరో మే 12 ( నిజం చెపుతాం )1965లో అల్వాల్‌లో ఏర్పడిన కాలనీని, పాత కాలానీ నుండి ఇళ్లను కూలగొట్టే ప్రయత్నం చేస్తూ, గుడులకు కూడా నోటీసులు ఇచ్చారు. ఆనాడు ఇక్కడ జనావాసాలకు ఆస్కారం లేదు. అప్పుడు ఇల్లు కట్టుకున్నరు,ఒక తరం త్యాగం చేస్తే.. రెండో తరం ఇల్లు కట్టుకుంది.. మూడో తరం చదువుకుంటోంది. బాలాజీ నగర్, అరుందతి నగర్ లో ఇలా ఉంది పరిస్థితి. ఇట్లలో కూకట్ పల్లిలో నల్లచెరువులో బుచ్చమ్మ అనే మహిళ చనిపోయింది. ప్రజల జీవనంలో మంచి మార్పు వస్తదని ముఖ్యమంత్రిని చేస్తే.. మేం ఎవరు చెప్పినా వినను.. నాకు నేను నిర్ణయం తీసుకుంటానంటున్నడు. హైడ్రా పేరుతో పక్కా ఇల్లు కూలగొట్టుడే. అడ్డమొచ్చినవాళ్లను బుల్డోజర్లతో తొక్కవలసిందే అన్నట్లుగా స్టేట్ మెంట్ ఇస్తున్నడు. ఇంటెలిజన్స్ వ్యవస్థ అయినా ఇక్కడి ప్రజల పరిస్థితి చెప్తుంటరు. కదా అయినా ఎందుకు వినడం లేదని ప్రశ్నించడం జరిగింది.ఎవరు చెప్పినా విననివారిని నాయకుడు అనరు.. సైకో అంటరు. ఆయనకు ఆయనే చెప్పుకుంటున్నరు క్రాక్ అని ఇలానే నల్లచెరువులో హైడ్రాతో ఇల్లు కూలగొట్టినప్పుడు బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకుని చనిపోయింది. ప్రజలు కంటిమీద కునుకు లేకుండా బాధపడ్తుంటే.. ఆత్మహత్య చేసుకుంటుంటే.. నవ్వేవాళ్లను సైకో అంటరు.కోర్టుల్లో అడ్వకేట్లు వాదిస్తరు. అంతిమ న్యాయ నిర్ణేత జడ్జి ది ఉంటది.ప్రజాస్వామ్యంలో ఏ పార్టీ కర్తవ్యం ఆ పార్టీకి ఉంటది. ఆయా పార్టీల ఎజెండా ఆయా పార్టీలకు ఉంటది. కాని అంతిమంగా న్యాయ నిర్ణేతలు ప్రజలే ఉంటరు. చైతన్యపురి, పణిగిరి కాలనీ 50 సంవత్సరాల చరిత్రకలిగిన కాలనీలు. అక్కడ ఆనాడు బాజప్తా లేఅవుట్ లు చేస్తే కొనుక్కుని కట్టుకున్నఇండ్లవి. మూసీ సుందరీకరణ చేస్తమని చెప్పిన్రు. చైతన్యపురిలో విలువైన భూమి కాబట్టి.. ఇక్కడైతేనే కొన్ని మాల్స్ కట్టొచ్చు.. పైసలొస్తయని ఇక్కడ ఇండ్లు కూలగొట్టడానికి వచ్చిన్రు.నేను ఆనాడు ఏ పై అధికారితో మాట్లాడినా కూడా కూలగొట్టడం లేదని, ఆక్రమించుకోవడం లేదని చెప్పిన్రు. అక్కడ మూసీ నది చివరకు ఉండే కిరాయికి ఉండే వాళ్లతో దొంగ స్టేట్ మెంట్లు ఇప్పించారు. చివరికి దీనికి వ్యతిరేకంగా ఇందిరా పార్క్ వేదికగా బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ధర్నా చేపట్టడం జరిగింది. గత 5-10 ఏళ్ల క్రితం నిర్మించిన ఇండ్లను, కట్టడాలను కూలగొట్టమని హైడ్రా ప్రకటించింది. మళ్లీ బాచుపల్లి, ప్రగతి నగర్ లో 5-7 అంతస్థుల భవనాలను కూలగొడుతామని నోటీసులిచ్చారని అక్కడ నివాసం ఉంటున్న ప్రజలు ఆర్తనాదాలు పెట్టారు. అంతకుముందు మచ్చబొల్లారంలో డివిజన్ నం: 133 లో ఒక హిందూ శ్మశానవాటికతో పాటు ముస్లిం శ్మశానవాటికలు ఉన్నాయి. ఇవి గవర్నమెంట్ భూమిలో వెలిసినవి కాదు. ఈ శ్మశాన వాటిక కోసం సామల వెంకట్ రెడ్డి అనే భూదాత 20 ఎకరాల భూమి కొని.. 5 ఎకరాల భూమి ముస్లిం శ్మశాన వాటికకు, 15 ఎకరాల భూమిని హిందూ శ్మశానవాటికకకు ఇచ్చారు. మచ్చబొల్లారం చుట్టూ 55 కాలనీలు ఉంటాయి. అక్కడ భూముల్లో కూడా కూల్చివేతలు చేశారు. దీనిపై మున్సిపల్ అధికారులు, కలెక్టర్ తో మాట్లాడిన. అక్కడ షెడ్ల కూలగొట్టడాన్ని ఆపస్తమని చెప్పిన్రు. కాని ఆపలేదు. దీనిపై ఏ అధికారి దగ్గరకు వెళ్లినా పట్టించుకోలేదు.కండ్లముందే 20 లక్షల పైన పైసలతొ కొనుక్కుని పోతున్నా మరి, గతంలో మున్సిపల్ అధికారులు, ఇతర అధికారులు పర్మిషన్ ఇచ్చినట్లు? ఎలా ప్రాపర్టీ ట్యాక్స్ తీసుకుంటున్నరు. ఇలా ప్రాపర్టీ ట్యాక్స్ తీసుకుంటున్నా.. ఇక్కడ కూల్చివేతలు ఎలా చేస్తున్నరని నిలదీసినం. అక్కడ కార్గిల్ యుద్ధంలో చనిపోయిన వారి కుటుంబాల ఇండ్లు కూడా ఉన్నవి. హిందూ శ్మశనవాటికలో రెండు షెడ్లు కట్టి చెత్తను డంప్ చేశారు.



దీంతో బాలాజీ నగర్ లోని ప్రజలకు కూడా దుర్గంధం బాధ భరించలేక కోర్టుకు వెళ్లారు.కోర్టు స్టే ఇచ్చినా కూడా ఆపగలిగే దమ్ము ఈ ప్రభుత్వ అధికారులకు లేకుండా జరిగింది. బాలాజీనగర్, అస్మత్ పేట్ చెరువు, కూకట్ పల్లి చెరువుల వద్ద లేక్ వ్యూ ఉంది.ఒకప్పుడు లేక్ వ్యూ అని చెబితే మంచి రేటుకు భూమి అమ్మకాలు జరిగేవి. కాని ఈరోజుల్లో లేక్ వ్యూ అని చెబితే మరణశాసనంగానే మిగిలాయి. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ కుప్పకూలడానికి ప్రధాన కారణం సీఎం రేవంత్ రెడ్డియే. ఆనాడు మాట ఇస్తే తప్పని వ్యక్తి అని, మడపతిప్పని వ్యక్తి అని చెప్పుకున్న కేసీఆర్.. ధనిక రాష్ట్రమని చెప్పిన ముఖ్యమంత్రి.. లక్ష రుణమాఫీ చేయడంలో వెనుకపడిపోయారు. చివరికి అప్పులమీద అప్పులు జేసిండు తప్పితే.. రైతుబంధు, ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇయ్యలేకపోయిండు. నేను ఆరు బడ్జెట్ లు ప్రవేశపెట్టిన మాజీ ఆర్థిక మంత్రిని. సంవత్సరానికి రూ. 5 వేలు కూడా అదనంగా ఖర్చుపెట్టే ఆస్కారం లేదని రేవంత్ రెడ్డికి చెప్పిన. 6 గ్యారంటీలు, 66 హామీలు, 420 పనులకు అనేక రకాలుగా అబద్ధాలు ఆడిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని.. 15 నెలల పాలనలోనే ప్రజలకు అర్థమైంది. ధీన్ దయాళ్ నగర్, దత్తాత్రేయ నగర్, వాజ్ పేయి నగర్.. ఇవన్నీ బిజెపి కూడులేని, గూడులేనివాళ్లకు ఆదుకున్న పార్టీ బిజెపి.

# ప్రజలకు మరింత చేరువగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు


**- అమలు లోకి మరో 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్,**
**- ప్రజలకు సంతృప్తికర సేవలే అంతిమ లక్ష్యం,**
**- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్మే 12 ( నిజం చెపుతాం )ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించాలన్న లక్ష్యంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రజలకు మరింత చేరువచేస్తున్నట్లు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్న ప్రభుత్వ ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా అధికారులు పని చేయాలని కోరారు. రెండవ దశలో భాగంగా రాష్ట్రం లో 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సోమవారం నాడు స్లాట్ బుకింగ్ విధానం ప్రారంభమైంది. మొదటి దశలో ని 22 సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో, రెండో దశలో 25 సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో స్లాట్ బుకింగ్ విధానాన్ని మంత్రి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సోమవారం తో 47 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ విధానం అమలులోకి వచ్చిందని, వచ్చేనెలలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానం అమలు చేస్తామన్నారు. రిజిస్ట్రేషన్‌కు వచ్చి గంటల తరబడి చెట్ల కింద నిరీక్షించి క్యూ లైన్లలో నిల్చోనే పరిస్దితికి అడ్డుకట్ట వేసేందుకు, సమయాన్ని ఆదా చేసేందుకు, పారదర్శకతను తీసుకురావడానికి ఈ స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. త్వరలో క్యూలైన్లకు గుడ్‌బై చెప్పే రోజులు వస్తాయని దళారులు ప్రమేయం కూడా ఉండబోదన్నారు. ఈ స్లాట్ బుకింగ్ ద్వారా కేవలం 15 నిమిషాలలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అవుతుండడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రిజిస్ట్రేషన్ శాఖ అధికారిక వెబ్ సైట్ రిజిస్ట్రేషన్.తెలంగాణ.గవర్నమెంట్.ఇన్ )స్లాట్ బుకింగ్ మాడ్యూల్ ద్వారా ఏరోజు వీలుంటే ఆరోజు ఆ సమయానికి వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకునేలా స్లాట్ బుకింగ్ ఉపయోగపడుతుందని అలాగే సేవల్లో జాప్యం, సిఫార్సులు, దళారుల జోక్యం లేకుండా ప్రజలు మెరుగైన సేవలు అందుతాయని అన్నారు. ప్రజల సౌకర్యార్థం అవసరమైన చోట రిజిస్ట్రార్ల సంఖ్యకూడా పెంచుతున్నామని మంత్రి వివరించారు.స్లాట్ బుకింగ్ అనుభవాలు,10 నిముషాల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తి ( సంతోష్‌కుమార్ రెడ్డి - ఉప్పల్ ఎస్.ఆర్. వో ఆఫీస్) ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో నా ఇంటి రిజిస్ట్రేషన్ కోసం శుక్రవారమే స్లాట్ బుకింగ్ చేసుకున్నాను. ఐఐసిటీ కాలనీ- బోడుప్పల్ లో ఉంటున్న నేను రిజిస్ట్రార్ ఆఫీసుకు వెళ్లినంత సమయం కూడా అక్కడ రిజిస్ట్రేషన్ ఆఫీసులో పట్టలేదు. కేవలం 10 నిముషాల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తయింది. మొత్తం అరగంట వ్యవధిలోనే డాక్యుమెంటు తీసుకొని వచ్చేశాం. నిజంగా ఈ విధానం చాలా బాగుంది. దీనివలన ఎక్కడా ఇబ్బంది పడలేదు సరికదా సమయం చాలా ఆదా అయింది. సో హ్యాపీ,2-3 రోజులు పట్టే పని ఇప్పుడు అరగంటలోనే: ఎ. శ్రీలత ( కాప్రా- ఎస్.ఆర్. వో ఆఫీస్)వడ్డేపల్లికి చెందిన మేము సోమవారం కాప్రా ఎస్.ఆర్. వో ఆఫీస్ లో స్లాట్ బుకింగ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్నాం. గతంలో రిజిస్ట్రేషన్‌కు ఒక రోజంతా ఉండేవారం. తరువాత 2 నుంచి 3 రోజుల తర్వాత మాకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఇచ్చేవారు. ఇప్పుడది లేదు రిజిస్ట్రేషన్ 15 నిముషాల్లో పూర్తవడం, మరో 15 నిముషాల్లో డాక్యుమెంట్లు సిద్ధం కావడం చాలా బాగుంది. రద్దీ లేకుండా ప్రశాంత వాతావరణంలో పని పూర్తయింది. దీనినే కొనసాగించడం ఎంతో ఉత్తమం,ఒకేసారి రిజిస్ట్రేషన్ - మ్యుటేషన్ చాలా సౌకర్యవంతం: సరళ ఎన్. సరళ ( హనుమకొండ -ఎస్.ఆర్. వో ఆఫీస్)హనుమకొండ ఎస్.ఆర్. వో ఆఫీస్ లో సోమవారం



ప్రారంభమైన స్లాట్ బుకింగ్ వలన ఒకేసారి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ కూడా జరగడం చాలా సౌకర్యంగా అనిపించింది. గతంలో రిజిస్ట్రేషన్ ఒక తంతు అయితే మ్యుటేషన్ మరో తంతుగా మూడు రోజులకు మించి జరిగేది. కానీ కొత్త స్లాట్ విధానం వలన మా ప్లాట్ రిజిస్ట్రేషన్ , మ్యుటేషన్ కూడా జరిగిపోయింది. డాక్యుమెంట్ రైటర్ సాయంతో మేం స్లాట్ బుక్ చేసుకున్నాం. మాకు ఎక్కడా అదనపు ఖర్చులు లేవు. ఈ రోజు ఉదయం స్లాట్ బుక్ చేసుకున్నాం. ఇదే రోజు మొత్తం పని పూర్తయింది. సూపర్ సిస్టమ్!అధికారుల సహకారం బాగుంది : ( ఎ. భారతమ్మ కల్వకుర్తి ఎస్. ఆర్.వో ఆఫీస్)కల్వకుర్తి ఎస్. ఆర్.వో ఆఫీస్ లో సోమవారం మా ఇంటిస్థలం కొనుగోలుకు సంబంధించిన రిజిస్ట్రేషన్ జరిగింది.నిన్ననే స్లాట్ బుక్‌చేయించాం. గతంలోలా డాక్యుమెంట్ రైటర్ల హవా కనిపించలేదు. అధికారులు చాలా బాగా సహకరించారు. పని చాలా తొందరగా పూర్తయింది. మొదటి నుంచి స్లాట్ బుకింగ్ కు అవసరమైన డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేయడం వంటి పనుల కారణంగా హడావుడి లేకుండా రిజిస్ట్రేషన్ జరిగిపోయింది. ఇటువంటి విధానాలు ప్రజలకు ఉపయోగపడుతున్నాయని మాతో పాటు రిజిస్ట్రేషన్‌కు వచ్చిన వారు కూడా చెబుతున్నారు.

# అధికార ఘనం... ఇదేమి చోద్యం...







మొదటిపేజీ తరువాయి..

## ప్రజా ప్రభుత్వంలో అంతుపట్టని అక్రమాలు ...

కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది మరోటి అనడానికి ఆదివారం కంటపడిన దృశ్యాలు అనే చెప్పాలి! ప్రభుత్వంలోకి రాగానే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇసుక ర్యాంప్ లో అక్రమాలు కట్టడి అంటూ మితిమీరిన అక్రమాలకు తెరలేపిందనే చెప్పాలి.పైకి పకడ్బందీ ఆదేశాలు జారీ చేసినప్పటికీ అవేమీ అమలు కావడంలేదనేది సుస్పష్టం.అధికార యంత్రాంగం సైతం అక్రమాలు ప్రోత్సాహకాలు అందిస్తోంది అనడానికి ఈ దృశ్యాలే సాక్ష్యాలు...అందులో భాగంగానే మైనింగ్ శాఖ,టిజిఎండిసీ అధికారులు బారీగా ముడుపులు అందుకున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి... మొదట్లో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టిన కలెక్టర్ సాబ్ కానీ జిల్లా పోలీసు అధికారులు కానీ కన్నెత్తి చూడకపోవడం అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఇప్పటికైన ఇలాంటి అక్రమాలకు చెక్ పెట్టాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి.

